# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 1 అక్టోబర్ 2023 16 పేజీలు


## బాల్యవివాహాలపై కఠిన చర్యలు తీసుకోవాలి



**హైకోర్టు జడ్జి జస్టిస్ ఎం.జి ప్రియదర్శిని**

మహబూబాబాద్, సెప్టెంబర్30, ప్రభాతవార్త

బాల్యవివాహాలపై కఠిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు జడ్జి జస్టిస్ ఎం.జి ప్రియదర్శిని జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. శనివారం జస్టిస్ ఎం.జి ప్రియదర్శిని జిల్లా పర్యటన సందర్భంగా జిల్లా కోర్టును సందర్శించారు...

2లో..

## జనగామ బీఆర్ఎస్‌లో... కుట్రలు



- రాముడి వనవాసం.. ద్రౌపది వస్త్రాభరణం కంటే దారుణంగా కుట్రలు
- సీఎం కేసీఆర్ చెప్పినా ఏమిటీ ఈ కుతంత్రాలు..?
- కేటీఆర్ ఆదేశాలు ధిక్కరించి మీటింగ్ ఏర్పాటుపై ఆగ్రహం
- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో రామాయణంలో శ్రీరాముడి వనవాసం, మహాభారతంలో ద్రౌపది వస్త్రాభరణం కంటే ఘోరంగా రాజకీయ కుట్రలు జరుగుతున్నాయని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన కార్యకర్తల సమావేశం, అనంతరం కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14ఏళ్ల అనుబంధం జనగామ నియోజకవర్గ ప్రజలతో ఏర్పర్చుకున్నానని, ఆ అనుబంధం మరువలేనిదని, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవా చేశానన్నారు. కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న జనగామలో తాను బీఆర్ఎస్‌కు ఎదురులేకుండా చేసి ఎవరు నిలబడ్డా గెలుస్తారనే స్థాయికి తీసుకవచ్చానన్నారు. గత కొద్దిరోజుల క్రితం వరంగల్ నుంచి కేటీఆర్‌తో తిరిగి వస్తున్న క్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో ముత్తన్న నీకు త్వరలోనే ప్రమోషన్ ఉంటుందని చెప్పినా స్థానిక ప్రజలతో ఉండడం ఇష్టమని, పధోన్నతి అవసరం లేదని తెలిపినట్లు తెలిపారు. పనులతో పేరు రావాలే తప్ప వేషభాషలతో కాదన్నారు. కానీ జనగామ నియోజకవర్గంలో రోజురోజుకు పార్టీలో రాజకీయ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. తెలంగాణలో ఏ నియోజకవర్గంలో అయినా ఎమ్మెల్యేను కాదని మంత్రులు, ఇంకా ఎవరైనా సరే అడుగుపెట్టరాదని స్వయంగా సీఎం కేసీఆర్ చెప్పిన తరువాత ఈ కుతంత్రాలు ఏమిటని నిలదీశారు...

2లో..

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



**మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

రాయపర్తి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి పారుదల శాక మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి 563 పైన సబ్ స్టేషన్ నుండి పెట్రోల్ పంపు వరకు 13 కోట్ల రూపాయలతో సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు.బస్‌స్టాండ్ ఆవరణలో రూరల్ మార్ట్ ప్రారంభించారు.అనంతరం మార్కెట్ కమిటీ భవనాన్ని ప్రారంభించారు.అనంతరం స్వర్ణ భారతి మండల 14వ వార్షికోత్సవ మహిళా మహాసభలో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్యతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రికి మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ మహిళలను చైతన్యం చేసిన మహనీయుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం,సీఎం కేసీఆర్ లక్ష్య అని అన్నారు.వడ్డీలేని రుణాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వామని అన్నారు.పాలకుర్తి నియోజకవర్గంలో ప్రత్యేకించి రాయపర్తి మండ లంలో మహిళా సమాఖ్య...

2 లో..

## అన్నిరంగాలను అభివృద్ధి పరచడం కోసమే నీతిఆయోగ్



**జిల్లా కలెక్టర్ శశంక**

2లో...

మహబూబాబాద్, సెప్టెంబర్30, ప్రభాతవార్త

దేశంలోని అభివృద్ధికి నోచుకొని వెనుకబడిన ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు కేంద్రప్రభుత్వ సంస్థ నీతి ఆయోగ్ ద్వారా చర్యలు చేపట్టిందని అందులో భాగంగానే జిల్లాలోని గంగారం మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శశంక తెలిపారు. శనివారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఢిల్లీ నుండి ప్రధానమంత్రి నీతిఆయోగ్ కింద దేశంలోని వివిధ ప్రాంతాలలో పరిస్థితులను ఆయా రాష్ట్రాల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. నీతి ఆయోగ్ ద్వారా ఏ విధంగా అభివృద్ధి చేపట్టవచ్చునో వివరించారు. ఈ సందర్భంగా గంగారం మండల అభివృద్ధిపై కలెక్టర్ సమిక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్య, వైద్యరంగాలపై ప్రధాన దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్, రవాణా కమ్యూనికేషన్ రంగాల మెరుగుదలకు కావాల్సిన సౌకర్యాలు, రహదారుల నిర్మాణం, మార్కెటింగ్‌సౌకర్యాలు, ఉపాధి కల్పనకు యువత నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు శిక్షణ తరగతుల...

## ఆ ఎయిడెడ్ పాఠశాలలో విద్య అందని.... ద్రాక్షేనా...

2 లో..






- 60 మంది విద్యార్థులు
- ఆరు బయట చదువులు
- నామమాత్రంగా తరగతుల నిర్వహణ
- పట్టించుకోని అధికారులు

నర్సంపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

విద్యార్థుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పాఠశాలల నిర్వహణకు ప్రభుత్వం కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలాగానే మిగులుపోతుందని ఉదాహరణకు పట్టణంలోని...

# బాల్యవివాహాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మహబూబాబాద్, సెప్టెంబర్30, ప్రభాతవార్త**

ఈ సందర్భంగా న్యాయవ్యాదులతో సమావేశాలు నిర్వహించి పలు కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. విద్య,వైద్య నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ శశాంక వివరించారు. జిల్లాలో 13వేల మంది విద్యను అభ్యసిస్తుండగా 80శాతం మందికి ప్రభుత్వ ఉచిత భోజనంతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో వెనుకబడిన తరగతులు షెడ్యూల్ కూలాలకు షెడ్యుల్ తెగలకు మైనార్టీకి చెందిన విద్యార్ధిని విద్యార్థులకు గురుకులాలు ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు వివరించారు. పదవ తరగతి ఫలితాలు కూడా 83శాతంతో ఉందని వందకు వందశాతం ఫలితాలు సాదించేందుకు గాను పాఠశాలల వారిగా సమీక్షిస్తున్నామన్నారు. మహబూబాబాద్ జిల్లాలో



మెడికల్ కళాశాల ఏర్పాటుతో 20మంది డాక్టర్లు ఉండే ఈ ప్రాంతానికి 80మంది డాక్టర్లు రావడం జరిగింద న్నారు. అంతేగాక నర్సింగ్ కళాశాలలో కూడా 60మంది విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. జిల్లాలో 21ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా 173సబ్‌సెంటర్లు, 139పల్లె ధవా ఖానాలు ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో యాద వులు ఎక్కువగా ఉన్నందున పశువైద్య శాలల సేవలను కూడా విస్తరింప చేస్తున్నా మన్నారు. బాల్యవివాహాల నియంత్రణ విధానాలపై బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ నాగవాణితో సమీక్షిస్తూ 25నుండి 30వరకు కేసులు ఉన్నా యని దృష్టికి తెగా ఇకపై పోలీస్ శాఖ సహకారంతో కఠిన చర్యలు తీసుకోవా లన్నారు. ఫోక్సో కేసులపై అవగాహన కార్య క్రమాలు నిర్వహించా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి పసు పులేటి చంద్రశేఖరప్రసాద్, సీని యర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జిలు మౌనిక, తిరుపతి, మట్ట సరిత, జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పి చంద్రమోహన్, ఆర్డివో అలివేలు, విద్యాశాఖ అధికారి రామారావు, వైద్యాధికారి అంబరీష, బాలల పరిరక్షణ కమిటీ సభ్యుడు పరికిపండ్ల అశోక్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వెంకటస్వామి, క్రాంతికుమార్, వెంకటయ్య, ఎజిపి ఆనంద్, పిపిలు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఎయిడేడ్ పాఠశాలో విద్య అందని ద్రాక్షేనా...?

**నర్సంపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

నెహ్రూనగర్ పశువుల దావఖానకు ఎదురుగా ఉన్న శ్రీ వివేకవర్ధని ఎయిడేడ్ స్కూలును చెప్పవచ్చు.ప్రభుత్వ విద్య అందని కాలంలో సుమరు 40 సంవత్సరాల క్రితం పట్టణంలో కొన్ని ప్రైవేట్ పాఠాశాలలు వెలిశాయి. పాఠశాలల మౌలిక సదుపాయాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని పాఠశాలలను ఎయిడేడ్ పాఠశాలలుగా గుర్తించింది. నర్స ంపేటలో గత కొన్ని సంవత్సరాలుగా వివేకవర్ధని పాఠశాల పరిస్థితి పట్టణంలోని ద్వారాకపేట రోడ్డు పశువుల దవాఖాన ఎదురుగా ఉన్న ప్రైవేట్ రేకుల షెడ్డులో తరగతులు నిర్వహించేవారు. కానీ ఎప్పుడు చూసిన 20 మంది లోపు మాత్రమే విద్యార్థులు కనబడుతున్నారని స్థానికులు తెలిపారు.కాగా వర్షం వస్తే విద్యా ర్థులను ఇంటికి పంపిస్తారని విద్యా బోధన చేయాల్సిన ఉపాధ్యాయ దంపతులు ఇద్దరు వంతుల వారిగా విధులకు వస్తారనే ఆరోపణలు ఉన్నాయి.ఆరుబయట అరకొర వసతులతో విద్యాబోధన చేస్తుండడం వల్ల విద్యార్థులు నాణ్యమైన విద్య అందడం లేదని విమర్శలు వస్తున్నాయి,కొన్ని సంద ర్భాలలో ఉపాధ్యాయులు ఇద్దరు విధులకు ఎగనామం పెడతారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి.ఈ పాఠశాలను కేవలం ఆ ఇద్దరు ఉపా ధ్యాయుల దంపతుల కోసమే నిర్వహి స్తున్నట్లు అనిపిస్తుంది.ఇటీవల పాత్రికేయ బృందం అటువైపుగా వెళ్లే క్రమంలో పాఠ శాలను సందర్శించగా మహిళా ఉపాధ్యా యురాలు సుమారు 20 మంది విద్యార్థులను అరు బయట కూర్చోబెట్టి విద్యాబోధన చేస్తున్నారు. శనివారం మధ్యాహ్నం 2:30 గంటల ప్రాంతంలో ప్రభాతవార్త పాఠవాలను సందర్శించగా రెండు గదులకు తాళాలు వేసి ఉన్నట్లు కనిపించింది.ఇట్టి విషయాన్ని ఆ వెంటనే మండల విద్యాశాఖ సిబ్బందికి తెలుపగా ఈ రోజు ఎలాంటి సెలవు లేదని తరగతులు నిర్వహించాలి కదా అని బదులిచ్చారు.విద్యాశాఖ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న ఈ పాఠశాల వైపు అధికారులు ఎవరు కన్నెత్తి చూడకపోవడం విడ్డూరంగా ఉంది.లక్షకు పైగా వేతనాలు తీసుకుంటున్న ఆ ఉపాధ్యాయ దంపతులు విధుల పట్ల నిర్లక్ష్యం చేయడం పలువురిని విస్మయానికి గురి చేస్తుంది. ఇప్పటికైనా



విద్యాశాఖ అధికారులు వివేకావర్ధని ఎయిడేడ్ పాఠశాలపై పర్యవేక్షణ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా చర్యలు చేపట్టే అవసరం ఉందని కోరుతున్నారు.

**విద్యాశాఖ అధికారి వివరణ....**

పాఠశాల దుస్థితిపై స్థానిక మండల విద్యా ధికారి రత్నామాలను ప్రభాతవార్త వివరణ అడగగా ప్రతి రోజు పాఠశాల నిర్వహణ జరుగు తుందని గత వారం విజేట్ చేయగా 37 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. పాఠశాలను మూసివేశారని అడగగా అలాంటిది ఏమి ఉండదని తాను ఇట్టి విషయమై తెలుసుకొని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అన్నిరంగాలను అభివృద్ధి పరుచడం కోసమే నీతిఆయోగ్

**మహబూబాబాద్, సెప్టెంబర్30, ప్రభాతవార్త**

దేశంలోని అభివృద్ధికి నోచుకొని వెనుకబడిన ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు కేంద్రప్రభుత్వ సంస్థ నీతి ఆయోగ్ ద్వారా చర్యలు చేపట్టిందని అందులో భాగంగానే జిల్లాలోని గంగారం మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శశంక తెలిపారు. శనివారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఢిల్లీ నుండి ప్రధానమంత్రి నీతిఆయోగ్ కింద దేశంలోని వివిధ ప్రాంతాలలో పరిస్థితులను ఆయా రాష్ట్రాల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. నీతి ఆయోగ్ ద్వారా ఏ విధంగా అభివృద్ధి చేపట్టవచ్చునో వివరించారు. ఈ సందర్భంగా గంగారం మండల అభివృద్ధిపై కలెక్టర్ సమిక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్య, వైద్యరంగాలపై ప్రధాన దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్, రవాణా కమ్యూనికేషన్ రంగాల మెరుగుదలకు కావాల్సిన సౌకర్యాలు, రహదారుల నిర్మాణం, మార్కెటింగ్‌సౌకర్యాలు, ఉపాధి కల్పనకు యువత నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు శిక్షణ తరగతుల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, డిఆర్‌డిఏ సన్యాసయ్య, సిపిఓ సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**రాయపర్తి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి పారుదల శాక మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి 563 పైన సబ్ స్టేషన్ నుండి పెట్రోల్ పంపు వరకు 13 కోట్ల రూపాయలతో సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు.బస్‌స్టాండ్ ఆవరణలో రూరల్ మార్ట్ ప్రారంభించారు.అనంతరం మార్కెట్ కమిటీ భవనాన్ని ప్రారంభించారు.అనంతరం స్వర్ణ భారతి మండల 14వ వార్షికోత్సవ మహిళా మహాసభలో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్యతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రికి మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి



మాట్లాడుతూ మహిళలను చైతన్యం చేసిన మహనీయుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం,సీఎం కేసీఆర్ లక్ష్య అని అన్నారు.వడ్డీలేని రుణాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వామని అన్నారు.పాలకుర్తి నియోజకవర్గంలో ప్రత్యేకించి రాయపర్తి మండలంలో మహిళా సమాఖ్య సంఘాలు,సభ్యులు అందరూ కలిసి రూరల్ మార్ట్ ఏర్పరుచుకోవడం అభినందనీయం అన్నారు.అలాగే గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ,జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో ఈ రూరల్ మార్ట్ నిర్వహణ ఖర్చులకు నాబార్డ్ వారు 6 లక్షల 50 వేల రూపాయలు గ్రాంటును దశల వారిగా రెండున్నర సంవత్సరాల వరకు అందజేస్తారనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి సంపత్ రావు, అడిషనల్ డిఆర్‌డిఓ పిడి శ్రీనివాస్, మండల సమైక్య అధ్యక్షురాలు అమరావతి, బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్ రావు, మునావత్ నరసింహానాయక్, స్వామి రాయుడు, పంజా కల్పన, గారే నర్సయ్య, గోవర్ధన్ రెడ్డి, దేవేందర్, దయాకర్, బిల్లా రాధి, రాంచందర్, ఎండి ఉస్మాన్, రవీందర్ రావు, వెంకటేశ్వర్లు, కిషన్ నాయక్, శ్రీనివాస్, కిరణ్ కుమార్, వివిధ గ్రామాల మహి ళలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## జనగామ

# బీఆర్ఎస్‌లో కుట్రలు..!

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో రామాయణంలో శ్రీరాముడి వనవాసం, మహాభారతంలో ద్రౌపది వస్త్రాభరణం కంటే ఘోరంగా రాజకీయ కుట్రలు జరుగుతున్నాయని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన కార్యకర్తల సమావేశం, అనంతరం కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14ఏళ్ల అనుబంధం జనగామ నియోజకవర్గ ప్రజలతో ఏర్పర్చుకున్నానని, ఆ అనుబంధం మరువలేనిదని, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవా చేశానన్నారు. కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న జనగామలో తాను బీఆర్ఎస్‌కు ఎదురులేకుండా చేసి ఎవరు నిలబడ్డా గెలుస్తారనే స్థాయికి తీసుకవచ్చానన్నారు. గత కొద్దిరోజుల క్రితం వరంగల్ నుంచి కేటీఆర్‌తో తిరిగి వస్తున్న క్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో ముత్తన్న నీకు త్వరలోనే ప్రమోషన్ ఉంటుందని చెప్పినా స్థానిక ప్రజలతో ఉండడం ఇష్టమని, పధోన్నతి అవసరం లేదని తెలిపినట్లు తెలిపారు. పనులతో పేరు రావాలే తప్ప వేషభాషలతో కాదన్నారు. కానీ జనగామ నియోజకవర్గంలో రోజురోజుకు పార్టీలో రాజకీయ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. తెలంగాణలో ఏ నియోజకవర్గంలో అయినా ఎమ్మెల్యేను కాదని మంత్రులు, ఇంకా ఎవరైనా సరే అడుగుపెట్టరాదని స్వయంగా సీఎం కేసీఆర్ చెప్పిన తరువాత ఈ కుతంత్రాలు ఏమిటని నిలదీశారు. గతంలో జనగామలో సమావేశం వద్దని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తిరిగి పంపించినా ఆయన ఆదేశాలు ధిక్కరించి మీటింగ్‌పెట్టుకున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తంచేశారు. తన బిడ్డతోనే సీటు పోతుందని కొంతమంది చెప్పే ప్రయత్నం చేస్తున్నారని, కానీ ఆమెతో పలికించే శక్తులు వేరే ఉన్నాయని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆరోపించారు. జనగామలో బీఆర్ఎస్ పార్టీని వర్గాలుగా విడగొట్టి చెల్లాచెదురు చేస్తున్న వ్యక్తులను ఆయన ఈసందర్భంగా తీవ్రంగా హెచ్చరించారు. ప్రజలకోసం నిర్మాణం చేసిన శాసనాలతోపాటు రాజ్యాంగానికి అడ్డుపడిన వ్యక్తులపై మాత్రమే దురుసుగా ప్రవర్థించాను తప్ప ఏనాడు వ్యక్తిగతంకోసం పాకులాడలేదని ఆయన స్పష్టంచేశారు. జనగామ బీఆర్ఎస్‌లో ఇప్పటివరకు ఒక్క కేసీఆర్ వర్గం తప్ప ఏవర్గం లేదని అలాంటిది ముత్తిరెడ్డి వర్గం అని చెప్పేవిధంగా చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. జనగామలో మరొకసారి ఒక్క అవకాశం ఇవ్వాలని, ఇప్పటివరకు మిగిలిన పనులన్నీ పూర్తిచేసి జిల్లాకు ఒక ఆకృతి తీసుకవస్తానని సీఎంను కోరడం జరిగిందన్నారు. ప్రజాసేవ చేయడమే తనకు తెలుసుఅని వేషం భాష మార్చడం రాదని ఆయన ఈసందర్భంగా స్పష్టంచేశారు. అనంతరం జనగామ అర్బన్ మండలంలోని 93మంది కళ్యాణ లక్షీనమ లబ్ధిధారులకు చెక్కులను పంపిణీచేశారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, ఏఎంసీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, నాయకులు పసుల ఏబేలు, మేకల రాంప్రసాద్, రాజీవ్‌రెడ్డి, బాల్‌నర్సయ్య, ఎండి.సమ్మద్, కరైశ్రీనివాస్, మామిడాల రాజు, గంగం సతీష్‌రెడ్డి, మసి ఉర్‌రహమాన్, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరిగౌడ్, మారబోయినపాండు, శ్రీనివాస్, అరవింద్‌రెడ్డి, విజయ్, జాయ శ్రీశైలం, లెనిన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బడికి వెళ్లి వస్తూ అనంత లోకాలకు..

**-ద్విచక్ర వాహనం ఢీకొని బాలుడు మృతి**

**-శోకసంద్రంలో గాంధీనగర్**

గణపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

బుడిబుడి అడుగులతో బడికి వెళ్లి దోస్తులతో చక్కని విద్యను అభ్యసించి తిరిగి తల్లితో ఇంటికి వెళ్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం ఢీకొని బాలుడు మరణించిన సంఘటన గణ పురం మండలంలోని గాంధీనగర్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలోల్కి వెళితే.. గాంధీనగర్ గ్రామానికి చెందిన వెంపటి భువన సుందర్ కుమారుడు వెంపటి సాహిత్95) రోజులాగే తల్లిదండ్రులు పాఠశాలలో వదిలేసి వచ్చి..సాయంత్రం బడి సమయం ముగిశాక కుమారున్ని ఇంటికి తీసుకొద్దామని వెళ్లి రోజు మాదిరిగానే కుమారున్ని తీసుకొని ఇంటికి వెళుతున్న క్రమంలో గాంధీనగరన గణపురం రహదారిపై టిఎస్25ఇ0700 నంబర్ గల ద్విచక్ర వాహనం బాలుడిని ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న స్థానికులు బాలుడిని వరంగల్‌లోని ఆసుపత్రిలో వైద్య చికిత్స కోసం తీసుకెళ్లగా చికిత్స పొందుతూ ఉదయం బాలుడు మరణించాడు. బుడిబుడి అడుగులతో నడుస్తూ వెళ్లిన తన కుమారుడు తిరిగి ఇంటికి రాలేదని తల్లిదండ్రులు గ్రామస్థులు శోకసంద్రంలో మునిగిపోయారు. ద్విచక్ర వాహనం నడిపిన వ్యక్తి మహాముత్తారం గ్రామానికి చెందిన తోకడి రమేష్ అతి వేగంతో ద్విచక్రవాహనం నడపడం వల్లే ఈప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. బాలుడి మృతికి కారణమైన రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు గణపురం ఎస్ఐ మచ్చ సాంభమూర్తి తెలిపారు.



-శోకసంద్రంలో గాంధీనగర్

గాంధీనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనీయర్ నాయకుడు వెంపటి భువనసుందర్ కుమారుడు రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను వరం గల్ జడ్పీ ఛైర్‌ఫర్సన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయ కులు, గ్రామస్థులు సెద్ద ఎత్తున తరలివచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బాలుడికి నివాళులర్పించారు.

## నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి



కాటారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

కాటారం మండలంలోని మేడిపల్లి అటవీ ప్రాంతంలో జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం, లారీ ఢీకొన్న సంఘ టన చోటుచేసకుంది. ఈప్రమా దంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న మల్హర్‌రావు మండలం నాచారం గ్రామానికి చెందిన చింతపల్లె రవీందర్(30) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన జరిగిన విషయాన్ని తెలుసు కున్న కాటారం ఎస్ఐ ఎం.అభినవ్ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అభినవ్ వెల్లడించారు.

## చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను కలిసిన ఉద్యోగుల సంఘం

నెక్కొండ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి రామ్‌రెడ్డి జిల్లా పరిషత్ వరంగల్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ పంచాయతీరాజ్ మిని స్టీరియల్ ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా శాఖ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో జి యుగేందర్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, బి ప్రవీణ్ కుమార్ జిల్లా కార్యదర్శి, ఎస్ ఉదయ్ భాస్కర్, అసోసియేటివ్ ప్రెసిడెంట్, ఎండి అభిద్ అలీ, స్టేట్ కౌన్సిలర్ బి రాజ్ కుమార్, స్టేట్ కౌన్సిలర్ పిఓం ప్రకాష్, స్టేట్ కౌన్సిలర్ డి ఎలిషమ్మ, స్టేట్ కౌన్సిలర్ జి యుగంధర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాజ్ కుమార్, ఆర్గనైజింగ్, హరిప్రసాద్, ఎక్జిక్యూటివ్ మెంబర్స్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలువురి చేరిక



ఖానాపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

మండలంలోని మనుబోతుల గడ్డ గ్రామానికి చెందిన కాంరగెస్ పార్టీ కార్యకర్తలు 35 కుటుంబాలు శనివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని అన్నారు.ఆబోతు రవికుమార్, మారబోయిన ఐలోని, మారబోయిన కొంరెల్లి, బానోతు శ్రీను, మారబోయిన రాములు, పోతుల రాకేష్, పోతుల రమేష్, అమ్మ అశోక్, తాడూరి రామ్ మూర్తి,బాదాసు రవి, జినుకల యాకంబ్రం, ఐలయ్య, రాగం ఐలోని, జన్ను రమేష్, బానోతు చక్రు, వల్లేపు ఎలయ్య, కందికొండ రాము, తెజావత్ హేమంత్, కందికొండ శ్యామ్, కాసర్ల శ్రీను, పోతుల వెంకన్న, ఒర్సు కృష్ణ, ఎస్‌కె సైదులు, ఎస్కె పాషా, ఎస్కె యాకూబ్, ఎస్కె మాధార్, బొంత రవి, బొంతా ఉప్పలయ్య, ఒర్సు వీరయ్య, పోతుల రమేష్, పోతుల వీరయ్య, పల్లె దూడయ్య, రాగం కొమురయ్య, బోధాసు రవి, మెరుగు శంకర్‌లను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వోడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ ప్రకాస్ రావు, బత్తిని శ్రీనివాస్, మహాలక్ష్మి, వెంకట నర్సయ్య, సర్పంచ్ వల్లెపు సోమయ్య, ఎంపిటిసి మస్తాన్, తేజవత్ బాలు, అబోతు అవోక్, ఎస్కె నాగుల్ మీరా, పోతుల మల్లేష్ పాల్గొన్నారు.

## రైళ్ల హాల్టింగ్‌ను పునరుద్ధరించాలి

కేసముద్రం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

కేసముద్రం రైల్వేస్టేషన్‌లో కోవిడ్ సమయంలో నిలపివేసిన రైళ్ల హాల్టింగ్‌ను రైల్వేశాఖ పునరుద్ధరించాలని సిపిఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శనివారం ఆ పార్టీ నాయకులతో కలిసి కేసముద్రం రైల్వే స్టేషన్ సూపరింటెంట్ నిస్సార్‌అహ మ్మద్‌కు వినతిపత్రం అందజేసారు. కేసముద్రం రైల్వే స్టేషన్‌లో గతంలో నిలిపిన పలు రైళ్లను కోవిడ్ సమయంలో రద్దు చేయడం వల్ల ఆ తర్వాత ఇక్కడి నుండి పలు ప్రాంతాలకు రైలు మార్గంలో వెళ్లే ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని వెంకటేశ్వర్లు అన్నారు. ప్రయాణీకుల ఇబ్బందులను ధృష్టిలో ఉంచుకొని రైళ్ల హాల్టింగ్‌ను పునరుద్దరించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో చాగంటి కిషన్, జాటోతు వెంకన్న, సావిత్ర, సిఐటియు మండల కార్యదర్శి జయరాజ్ పాల్గొన్నారు.

## గౌడ గర్జనను విజయవంతం చేయండి

-గౌడ గర్జన పోస్టర్ ఆవిష్కరణ



నర్సంపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షులు మచ్చిక చంద్రమౌళి గౌడ్ అధ్యక్షతన గౌడ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అక్టోబర్ 1న జరగబోయే గౌడ గర్జన వాల్ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా గౌడ జేఏసీ నాయకులు రామగోని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ బంధు 10 లక్షలు ప్రకటించి,18 సంవత్సరాలు నిండిన గౌడ యువలకు గీత కార్మిక సభ్యత్వం ఇవ్వాలి అలాగే గౌడులకు రాజ్యాధికారమే లక్ష్యంగా హన్మకొండలో జరగబోయే గౌడ గర్జన సభకు గౌడులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సభ్యులు బొమ్మగాని వెంకటయ్య గౌడ్, బండి సుధాకర్ గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, బోల్లేపెల్లి రాములు గౌడ్, రావుల బుచ్చయ్య గౌడ్, మచ్చిక రాజు గౌడ్, బోల్లేపెల్లి వీరయ్య గౌడ్, పొన్నం పవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు స్వచ్ఛమైన నీరు త్రాగాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



విద్యార్థులు స్వచ్ఛమైన నీరు త్రాగి ఆరోగ్యవంతంగా ఉండాలని ప్రధానో పాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్ ఉపా ధ్యాయుడు జనార్ధన్ నీటి శుద్ధి పరికరంకు 10 వేల రూపాయలు శనివారం అందజేశారు.అనంతరం ఉపాధ్యాయున్ని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛమైన నీరు త్రాగితే ఎదుగుదల ఆరోగ్యంగా ఉంటారన్నారు.కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యల బారిన పడవద్దన్నారు.నిరుపేద విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటే ఉచిత విద్యా మధ్యాహ్న భోజనం, ఉపకార వేతనం, రావాణా సౌకర్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం హిందీ భాషా దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, ఎంఎ అజీజ్, రావుల దేవేందర్, వీరభద్రయ్యచ కిష్టయ్య, శ్రీనివాస్, సుశీల, లీలావతి, సంధ్యారాణి, కరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## దుకాణాల ఏర్పాటుపై టెండర్ల ప్రక్రియ

**-రెండు టెండర్ల సరైన పాట రాక వాయిదా**

**-వెల్లడించిన కాళేశ్వర ఆలయ ఇఓ మహేష్**

కాటారం(మహదేవపూర్), సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వం-ముక్తీశ్వర స్వామి దేవాలయ ఆవరణలో వివిధ షాపులు నడుపుకునేందుకు శనివారం దేవస్థానం కార్యాలయం వద్ద టెండర్లు నిర్వహించినట్లు ఆలయ ఇఓ ఎస్.మహేష్ తెలిపారు. టెంకాయ పూజ సామాగ్రి అమ్ముకోను హక్కునకు, పాదరక్షలు లగేజీ బ్యాగులు భద్ర పర్చుకునే హక్కు, సులబ్ కాంప్లెక్స్ నడుపుకునే హక్కులకు సరైన పాట వచ్చినందున ఫైనల్ చేసినట్లు తెలిపారు. మిగతా రెండు టెండర్లకు సరైన పాట రానందున వాయిదా వేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇఓ ఎస్.మహేష్, ధర్మకర్తలు కామిడి రాంరెడ్డి, ఆరెల్లి సత్యనారాయణ గౌడ్, టెండర్ దారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ఏవిధంగా గుర్తించారో సమావేశం ఏర్పాటు చేయాలి

**-మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

కాటారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మహాముత్తారం, మహదేవపూర్, మల్హర్‌రావు, పలిమెల మండలంలలోని గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన దళిత, బీసీ, మైనార్టీ బంధు, గృహలక్ష్మీ పథకాలలో అర్హులను ఏవిధంగా గుర్తించడం జరిగిందో పూర్తి వివరాలు తెలుపుతూ జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. వెంటనే పూర్తి సమాచారం తెలుపుతూ జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశంను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌ని కోరినట్లు తెలిపారు.

## హెల్త్ సెంటర్‌లను పరిశీలించిన జాతీయ బృందం

మహాముత్తారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

మండలంలోని మీనాజీపేట హెల్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌ను శనివారం జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం పరిశీలించారు. బృందం సభ్యులు డాక్టర్ సబీర్ పటేల్, డాక్టర్ అమిత్ కుమార్ పరిశీలించినట్లు తెలిపారు. రికార్డులను పరిశీలించి, వైద్య సేవల అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీరామ్, జిలాల ప్రోగ్రామింగ్ అధికారులు డా.శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి, డా.అన్వేషిని, జిల్లా క్వాలిటీ మేనేజర్ డా.భానుకుమార్, స్థానిక వైద్యులు సందీప్, డిపిఓ చిరంజీవి,




డిస్ట్రిక్ ఏపీడలమిస్ట్ భాష్య నాయక్, డిడిఎంలు మధుబాబు, ప్రభాకర్, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్‌లు జ్యోతి, మమత, ఏఎన్ఎంలు కుమార, విజయ, ఆశావర్కర్లు రమాదేవి, పర్వీన్, సునీత తదితరులు పాల్గొన్నారు.

# నక్కజిత్తుల మాటలు నమ్మితే మళ్లా మోసపోతాం..

-ప్రాజెక్టు ఒడిదుడుకులను చూపించి మోసం చేసిండ్లు -పదవిలో ఉన్నోళ్లు పోరాటం చేస్తే ఎంతో పని జరిగేది -పదేండ్లు ప్రభుత్వంలో ఉండి ప్రజలను పట్టించుకోలే -ప్రాజెక్టుతో ధీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చేలా పని చేస్తా.. -మళ్లా మోసపోతారనే పాదయాత్రతో మీవద్దకు వచ్చినా -బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



**కాటారం(మహదేవపూర్), సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

ఎన్నికలు వస్తున్నాయని ఓట్ల కోసం వస్తున్న కాంగ్రెసోళ్ల నక్కజిత్తుల మాటలు నమ్మితే మళ్లీ మోసపోతామని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా మహదేవపూర్ మండలంలో జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్‌తో కలిసి పాదయాత్రను కొనసాగించారు. మండలంలోని సూరారం, బెగులూర్, ఎల్కేశ్వరం, బొమ్మాపూర్, మహదేవపూర్, ఎడపల్లి, కుదురుపల్లి, బీరసాగర్, కన్నెపల్లి, కాళేశ్వరం మీదుగా పాదయాత్రను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా మహిళలు మంగళహారతులతో నీరాజనాలు పలికారు. ఈసందర్భంగా సూరారం, అంబట్‌పల్లి గ్రామాల్లో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆనాడు ప్రభుత్వం ప్రాజెక్టు కట్టేందుకు నిర్ణయం తీసుకుందని, తాము ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించామని అన్నారు. ఒక కుటుంబంలో ఇంటి పెద్ద ఒక నిర్ణయం తీసుకుంటే కుటుంబ సభ్యులంతా ఎలా సహకరిస్తారో అదే తరహాలో తాము సైతం ప్రభుత్వానికి సహకరించామని తెలిపారు. అయితే ఒక అభివృద్ధి పని జరిగేటప్పుడు కొన్ని ఒడిదుడుకులు ఉండటం సహజమని, ఆఒడిదుడుకులను మీముందుకు తీసుకువచ్చి తనపై దుష్ప్రచారం చేసే మీకు దూరం చేశారని, ఆనాడు ప్రజలకు ఏదో చేస్తామని చెప్పి మోసం చేశారని ఆయన గుర్తు చేశారు. 40ఏండ్లు మన ఓట్లతో గెలిచిన నాయకులు పెద్దంపేట వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని, ఏనాడైనా ఆలోచన చేశారా అని ప్రశ్నించారు. ఈప్రాంత ప్రజలతో తనకున్నది ఓటు సంబంధం కాదని, పేగు బంధమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. తాను ఈపాదయాత్ర పేరుతో మిమ్మల్ని ఓట్లు వేయమనో గెలిపించమనో అడిగేందుకు రాలేదని, కాంగ్రెసోళ్ల మాయమాటలకు మోసపోవద్దని చెప్పేందుకు వచ్చానని అన్నారు. ఈసమాజం బాగుండాలని ఆలోచన చేసి సేవలు అందిస్తుంటే 15ఏండ్లుగా తనపై విషం చిమ్ముతూ అనేక నిందారోపణలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఆలోచన చేయాల్సిన సమయం వచ్చిందని, ఎవరు మన కోసం పని చేస్తారో, ఎవరు ఓట్ల కోసమే మభ్య పెడుతున్నారో గుర్తించాలని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో కాళేశ్వరం దేవస్థానం ఛైర్మన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస రావు, మార్కెట్ కమిటీ ఛైర్ఫర్సన్ పెండ్యాల మమత-మనోహర్, బిఆర్ఎస్ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీత, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి

-కాటారం ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్

-గురుకుల బాలురలో తనిఖీలు చేపట్టిన ఎంపిడిఓ



**కాటారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని కాటారం ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళశాలలో ఎంపిడిఓ శంకర్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. జిల్లా కెలక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని వసతి గృహాలను తనిఖీ చేస్తూ విద్యార్థుల ఇబ్బందులు, హస్టల్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరింపజేయడం కోసం తనిఖీలను చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కళశాలలో స్టాక్ రిజిష్టర్ ప్రకారం స్టోర్ రూం, వంటశాల అలాగే పిల్లల తరగతి గదులు తనిఖీ చేశారు. భోజన సదుపాయం పిల్లలకు పెట్టే భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్కూల్ క్యాంపస్ మొత్తంను కలియ తిరిగారు. అలాగే మిషన్ భగీరథ నీరు వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్, టాయిలెట్లను పరిశీలించారు. అలాగే లాస్ట్ టైం డాక్టర్ ఎప్పుడు వచ్చారని అడిగి తెలుసుకున్నారు. డైలీ అటెండెన్స్ పరిశీలన చేశారు. స్టాఫ్ ఎంతమంది ఉన్నారని, విద్యార్థులు సరిగా ఉంటున్నారా..లేదా...అని తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ బుచ్చయ్య, బోధన, బోధనేతర సిబ్బంది, కాటారం పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్



**కాటారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

ప్రతాపరుద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన కాటారం మండలం ప్రతాపగిరి గ్రామ పంచాయతీకి చెందిన వంగల నారాయణ అనే వ్యక్తి హఠాన్మరణం చెందగా వారి కుఉటంబాన్ని పరామర్శించి నారాయణ భార్య వంగల కమలకు 25కేజీల బియ్యం బస్తా, రూ.2వేల చెక్కును ప్రతాపరుద్ర వేల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షులు మెండ మల్లయ్య, ముఖ్య సలహదారుడు వేముల సమ్మయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముక్కెర తిరుపతి, ప్రతాపగిరి టీచర్ రమేష్ నాయక్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు గర్రెపల్లి శంకర్ చారి, వంగల జనార్ధన్ చారి, వంగల దేవేంద్ర చారితో పాటు తదితరులు అందజేశారు. అనంతరం ఆల్ ఇండియా శ్రీవిరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్(ఏఐవిఎఫ్) చిదినేపల్లి గ్రామ సంఘం అధ్యక్షులు బోనాల రమేష్ చారి సంఘం సభ్యులు వంగల నారాయణ చారి కుటుంబ సభ్యులను పరమార్శించి 25కేజీల బియ్యం బస్తాను అందజేశారు. ఈకార్యక్రమంలో అంగడి వెంకటేశ్వర్లు చారి, భీష్మచారి, బాపు చారి, శ్రీనివాస్ చారి, సతీష్ చారి, రమేష్ చారి, క్రిష్ణమూర్తి చారి తదితరులు పాల్గొన్నారు.

## నాయకపోడ్ మహసభను విజయవంతం చేయాలి

-మహముత్తారం మండల అధ్యక్షులు రాంనేని వెంకట్రాజం



**మహముత్తారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకపోడ్ సేవాసంఘం అధ్యక్షుడు గొట్టం భూమయ్య ఆదేశాల మేరకు కాటారం మండలంలో అతి త్వరలో చేపట్టే ఆదివాసీ నాయకపోడ్ మహసభను విజయవంతం చేయాలని మహముత్తారం మండలం అధ్యక్షుడు రాంనేని వెంకట్రాజం శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. నేడు ముత్తారం కమ్యూనిటీ హాల్‌లో జరిగే చర్చ సమావేశానికి ఆదివాసీ నాయకపోడ్‌లు అధిక సంఖ్యలో హాజరై ఆదివాసీలకు జరుగుతున్నా అన్యాయాలు ట్రైకార్ నిధులు జిల్లాలో ఐటిడిఏ కార్యాలయం పోడు భూముల పట్టాలు జిల్లాలో 20శాతమే పంపిణీ చేయడం, డబుల్ బెడ్‌రూం, గృహలక్ష్మీ, గిరిజన బంధు వంటి కార్యక్రమాలపైన చర్చించి కాటారంలో త్వరలో జరగబోయే ఆదివాసీ నాయకపోడ్ మహసభను భారీ ఎత్తున విజయవంతం చేసేందుకు మహముత్తారం మండలకేంద్రంలో ఆదివారం జరిగే చర్చ వేదికకు ఐదు మండలాల నాయకపోడ్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకపోడ్ సేవాసంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచందర్, సబ్ డివిజన్ అధ్యక్షుడు గాదె రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు బెల్లంకొండ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా స్థాయి క్రీడల్లో కేంబ్రిడ్జి విద్యార్థుల ప్రతిభ

-మెడల్స్ సాధించిన పది మంది విద్యార్థులు

-హర్షం వ్యక్తం చేసిన పాఠశాల యాజమాన్యం, సిబ్బంది

-అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ తాటి శ్రీనివాస్ గౌడ్



**కాటారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ టోర్నమెంటులో కాటారం ఏ1 కేంబ్రిడ్జి హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ తాటి శ్రీనివాస్ గౌడ్ శనివారం ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడల్లో మొదటి, రెండవ స్థానాన్ని కైవసం చేసుకొని మెడల్స్ సాధించినట్లు తెలిపారు. కేంబ్రిడ్జి పాఠశాల నుండి మొత్తం 10మంది విద్యార్థులు ఆయా క్రీడల్లో విజయం సాధించి మెడల్స్‌ను సాధించినట్లు తెలిపారు. సాధించిన వారిలో విద్యార్థులు వరుణ్, సృజన్, నిఖిల్, అంజన్న, మణికంఠ, హర్షిత, మల్లిక, కావ్య, వర్షిత, అంజలిలు ఉన్నట్లు తెలిపారు. దీంతో కేంబ్రిడ్జి హైస్కూల్ పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తాటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని తెలిపారు. ఓటమితో విద్యార్థులు నైరాశ్యం చెందవద్దని పట్టుదలతో ఉండి ప్రతి ఒక్క విద్యార్థి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని వారు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం పాఠశాల కరస్పాండెంట్ తాటి శ్రీనివాస్ గౌడ్, పాఠశాల డైరెక్టర్ అన్నమనేని పృధ్వీధర్ రావు, పాఠశాల పిఇటి నాగరాజు తదితరులు విద్యార్థులను అభినందించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**కాటారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

చాలీ చాలనీ జీతాలతో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరింపజేయాలన్నారు. ఈమేరకు మధ్యాహ్న భోజన కార్మికులు కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద సమస్యల పరిష్కారం కోసం నిరసించారు. రాష్ట్ర ప్రభుత్వం 8ప్రకారం వంట కార్మికులకు పెంచిన వేతనాలను, అసెంబ్లీ ప్రకటించిన నాటి నుండి ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు, వేతనాలను సత్వరమే అందజేయాలని వారు కోరారు. కనీస వేతనం రూ.26వేలు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు చీర్ల పద్మ, జనగామ పుష్ప, గౌని స్వరూప, చీర్ల సమ్మక్క, తక్కల్లపల్లి సులోచన తదితరులు పాల్గొన్నారు.

### మహముత్తారంలో...

మహముత్తారం మండలంలో తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికులు మండల విద్యాధికారి కార్యాలయం ముందు మూడవ రోజు సమ్మె చేపట్టారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సమ్మె బాటలో పాల్గొన్నట్లు మధ్యాహ్న భోజన కార్మికులు తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సమ్మెలో పాల్గొన్న వారు పర్షవేని మౌనిక, జోల లక్ష్మి,, జోడ చిన్నయ్య, ఒడెల ఉమాదేవి, బెల్లంకొండ స్వప్న, మంతెన సుశీల, తమ్ముడి చంద్రక్క, తులస ఉదయశ్రీ, ఆలోతు సమ్మక్క, బానోతు కమలమ్మచ కురుసం లత, గుంది సావిత్రి, ఒడెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కేయూలో కాంట్రాక్టు అధ్యాపకుల వంట వార్పు

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ఆరవ రోజు శనివారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు తమ విధులను బహిష్కరించి యూనివర్శిటీ పరిపాలన భవనం ముందు టెంట్ వేసుకుని నిరసన వ్యక్తంచేయడం జరిగింది. యూనివర్శిటీ పరిపాలన భవనం ముందునుంచి బైక్ ర్యాలీగా అమరవీరుల స్థూపం కలెక్టరేట్ బంగ్లా వరకు ర్యాలీ నిర్వహించారు. అమరవీరుల స్థూపవద్ద కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులర్ చేయాలని నినాదించుకుంటు ర్యాలీ చేశారు. ర్యాలీనుద్దేశించి తెలంగాణ ఆల్ యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల జేఏసీ వర్కింగ్ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. నిరవధిక సమ్మెకు మద్దతుగా ఉస్మానియా యూనివర్శిటీ నుంచి వచ్చిన అధ్యాపకులు కో-చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్లు, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం నుంచి వచ్చి డాక్టర్ వెంకటేశ్, జేఎన్టీయుహెచ్ నుంచి వచినచన అధ్యాపకులు అగ్రికల్చర్ యూనివర్శిటీ అధ్యాపకులు నాగిరెడ్డి, తెలంగాణ ఆల్ యూనివర్శిటీ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ అనిల్‌కుమార్,




డాక్టర్ నాగయ్య, డాక్టర్ మధుకర్‌రావు డాక్టర్ సతీష్‌కుమార్, డాక్టర్ జరుపుల చందులాల్, తూర్పాటి వెంకటేశ్, డాక్టర్ కవిత, దయాకర్, మంజుల, ఏటీబీటీ ప్రసాద్, డాక్టర్ అంజన్న రావు, కిషన్, డా. విజయ్‌కుమార్, కల్పన, లక్ష్మి, సౌజన్య, భాగ్య, సాహితి, సలోని, నీలిమ, కవిత, భాగ్యలక్ష్మి, చంద్రశేఖర్, రుమానా, ప్రియాంక తరుణ్, కిరణ్, నాగయ్య నరసింహులు, రమేష్, కృష్ణ, శివ, అమరేందర్ పాల్గొన్నారు.

# గంప గుత్తా ఓట్లు వరికోలు

**గ్రామాలలో ఆ పార్టీకి ఎదురీత**

**పరకాల, ప్రభాతవార్త**

గతంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో గంప గుత్తగా బిఆర్ఎస్ పార్టీకే ఓట్లు వేసిన గ్రామంగా పరకాల నియోజకర్గంలో వరికోలు గ్రామం ప్రసిద్ధికెక్కింది. అలాంటిది గ్రామస్తులు ఈ సారి బిఆర్ఎస్‌కు ఓట్లు వేయ మంటూ బిస్మించుకున్నారు. ఇప్పటికీ పరకాల సెగ్మెంట్ లోని రాయపర్తి, కౌకొండ, పుల్లిగిల్ల గ్రామాలలో దళితబంధు, గృహలక్ష్మి, బిసి బంధు విషయంలో జనం తిరగబడి నిరసనలు వ్యక్తం చేసిన ఉదంతాలు ఉన్నాయి. దీనిని బిజెపి పార్టీ వర్గీయులు పరకాల ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి నీ గ్రామాల్లో నిలదీసే చర్యలు మొదలయ్యాయని విమర్శించడం గమనార్హం. వరికోల్ గ్రామానికి చెందిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తన సొంత భూమినిడబల్ బెడ్ రూం ఇళ్ల కోసం విరాళంగా ఇవ్వడం జరిగింది. అక్కడ ఇళ్ల నిర్మాణం జరిగింది. ఇటీవల జరిగిన బిసి బంధు, మైనార్టీ బంధు, దళిత బంధు పథకాలలో కేవలం పార్టీలో సభ్యత్వం ఉన్న వారికే అందించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. విమర్శలు ఆరోపణలు చేయడం కూడా బిఆర్ఎస్ వ్యతిరేకంగా పరిణమించిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో కొనసాగుతున్న నిరాహారదీక్షలు



**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలనే సంకల్పంతో కేయూ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ జాక్ ఆద్వర్యంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో చేపట్టిన నిరాహారదీక్షలు ఐదవరోజు పూర్తయ్యాయి. దీక్షల ప్రారంభానికి ముఖ్య అతిథిగా కేయూసీటీఏ జాక్ చైర్మన్ డా. పి. కరుణాకర్ రావు విచ్చేసి ఈ రిలేనిరాహారదీక్షలు ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాలలో ఇరవైసంవత్సరాల నుంచి యూనివర్శిటీలలో రిక్రూట్ చేయలేకపోవడం వల్ల అధ్యాపకులు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్నారని, రెగ్యులరైజేషన్ అనేది సామాజిక సమస్యగా మారి మానసిక వేదనతో జీవితం గడుపుతున్నామని, సీఎం వారిపట్ల సానుకూలంగా ఆలోచించి రెగ్యులర్ చేయాలని కోరారు. దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నవారు డాక్టర్ ఆరూరి సూర్యం, డా. మాదాసి కనయ్య, డా. ఎ. సాంబశివరావు దీక్ష కార్యక్రమంలో కూర్చున్నవారిలో డా. బి. ప్రసాద్, డా. శ్రీలత, డా. ఎ. సరిత, డా. జి. రమేష్, డా. కొమురయ్య, డా. బి. ప్రసాద్, డా. ఎ. సాంబశివరావు, డా. ప్రవీణ్‌కుమార్, డా. కర్రె సదాశివ్, డాక్టర్ బి. రమాదేవి, డా. కె. భాగ్యలక్ష్మి, డా. శ్రీనివాస్ డా. కె. సాయి శరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలి

**మున్సిపల్ చైర్మన్ సోదా అనిత**

**పరకాల, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ పోషకాహారంపై అవగాహన పెంచుకుని సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత సూచించారు. మునిస్పల్ 14వ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని సిడిపిఓ భాగ్యలక్ష్మి, సూపర్వైజర్ హేమలత ఆధ్వర్యంలో నిర్వహించారు. పోషక విలువల గల ఆహార పదార్ధాల గురించి వివరించారు. విటమిన్స్, ప్రోటీన్లు, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషణ విలువలు ఏ ఆహార పదార్ధాల్లో లభిస్తాయో గర్బణీలకు, బాలింతలకు తల్లులకు తెలియజేశారు. ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ మహిళలు రక్తహీనత బారిన పడకుండా ఆకుకూరలు, కూరగాయలను సమృద్ధిగా తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సీఎంకేసీఆర్ పేద పిల్లల ఎదుగుదలకు గర్బిణీ స్త్రీల ఆరోగ్య కోసం పౌష్టిక ఆహారం అందించడానికి ఎన్నో రకాల సదుపాయాలు అందుబాటులోకి తీసుకువచ్చారని అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శనిగరపు రజిని, చందుపట్ల సుజాత, అంగన్వాడీ టీచర్లు బండి కవిత, రజిత, సునంద, మాధవి, కరుణ, అరుణపాల్గొన్నారు.

# పక్కాగా బీసీల రిజర్వేషన్ అమలు



**పరకాల, ప్రభాతవార్త**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు సముచిత రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో పరకాల సెగ్మెంట్‌లో ప్రకంపనలునెలకొన్నాయి. కచ్చితంగా రాబోయే ఎన్నికలలో బీసీలకు ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. అన్ని విధాల రిజర్వేషన్ల ప్రకారం అభ్యర్దులకు టికెట్‌లు ఇచ్చే దిశలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గత కొన్ని రోజులుగా చేస్తోంది. ఈ క్రమంలో పరకాల సెగ్మెంట్ బరిలోకి కొండా మురళీధర్‌రావు తెర మీదికి వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఆ పార్టీ వర్గీయులు చర్చించుకుంటున్నారు. ఇక్కడ వస్తావానార్ధం ఏమిటంటే బిఆర్ఎస్ పార్టీ మీసాలు మెలిసినోళ్లు, తొడలు కొట్టినోళ్లు పక్క నియోజకవర్గలకు వలస వెళ్లి పోయారని ఏకసక్కంగా మాట్లాడడంతో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్‌ల మధ్య కొన్నాళ్ల పాటు విమర్శనారోపణల యుద్ధం కొనసాగింది. ఆలు లేదు చూలు లేదు ఈ క్రమంలో ఎన్నికల శంఖారావం మోగక ముందే చులకనాత్మకంగా విమర్శనస్త్రాలకు ఆ రెండు పార్టీలు పాల్పడడం కూడా నియోజకవర్గంలో ప్రధానంగా చర్చనీయాంశంగా మారాయి. పరోక్షంగా బిఆర్ఎస్ పార్టీకి పరకాల సెగ్మెంటలో వ్యతిరేకత ఉందని రాజకీయ విశ్లేకులు చెబుతున్నారు. దానిని సరిదిద్దుకోకుండా ఏకపోకడపోతున్న బిఆర్ఎస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో ఎలాంటి పరిణామం ఎదురవుతుందోనని రాజకీయ దురందులు సందేహాలు వ్యక్తం చేయడం గమనార్హం. ఒక ఇంటికి రెండు టికెట్లు ఇవ్వమన్న సిద్ధాంతానికి తిలోధకాలిచ్చి పరకాల సెగ్మెంట్ బరిలో దీటైనా నాయకుడిని నిలపాలని కాంగ్రెస్ పార్టీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో పరకాల సెగ్మెంట్ తెర మీదకి కొండా మురళీధర్ రావు పేరు వినవస్తుంది. ఏది ఏమైనప్పటికీ బిజెపి నుండి కూడా బిసి వర్గానికి చెందిన అభ్యర్థియే బరిలో నిలిచే అవకాశం ఉన్నట్లు విశదవుతుంది.




## సియు కేరళలో అడ్మిషన్ పొందిన పింగళి ప్రభుత్వ మహిళ కళాశాల విద్యార్ధిని



**హన్మకొండ, ప్రభాతవార్త**

స్తానిక పింగళి ప్రభుత్వ మహిళ కళాశాలలో చదివిన దుర్గం రమ్యకు కేరళలోని సెంట్రల్ యూనివర్సిటీ లో జెనెటిక్ సైన్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ అడ్మిషన్ పొందినట్లుక ళాశాల ప్రిన్సిపల్ లెప్టినెంట్ ప్రొఫెసర్ చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. పింగళి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ సంవత్సరం బిఎస్సి ఎంజెడ్ సి ఫైనల్ ఇయర్ పూర్తి చేసిన దుర్గం రమ్యకు కేరళలో ఉన్న ప్రతిష్టాత్మకమైన సెంట్రల్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ సైన్స్ జెనెటిక్ సైన్స్‌లో చేరబోతుందని తెలిపారు. ఈ సందర్బంగాసెంట్రల్ యూనివర్సిటీలో సీటు పొందిన దుర్గం రమ్యను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం ఘనంగా సన్మానించి అభినందించారు. విద్యార్ధులు తమ భవిష్యత్‌తో పాటు తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రామకృష్ణరెడ్డి, అకాడమిక్ కో-ఆర్డినేటర్ పార్వతి, కంప్యూటర్ ఇంచార్జ్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అరెస్టు సరైంది కాదు

**ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి నాయకుల నిరసన**

**హన్మకొండ, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాటు నాయుడు అక్రమ అరెస్టు సరైంది కాదని అందుకు మద్దతుగా శనివారం టిడిపి నాయకులు హన్మకొండ ఎన్టీఆర్‌విగ్రహం వద్ద వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి ఎండి రహీం ఆధ్వర్యంలో నేతలు ఈలలు వేసి విజిల్‌లు మోగించి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ తాడేపల్లి ప్యాలెస్‌లో రాక్షసానందం పొందుతున్న సైకో జగన్ చెవులు చిల్లులు పడేలా, నవరంధ్రాలు మూసుకుపోయే విధంగా మోత మోగించి నియంతను గద్దె దించే వరకు చంద్రబాబు నాయుడికి మద్దతు ఉంటుందని హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు నిర్దోషి కడిగిన ముత్యం అని త్వరలో జైలు నుండి బయటకురావాలని కోరుకున్నారు. తెలంగాణ ఎవరైనా నిరసన కార్యక్రమం చేసుకోవచ్చునని తెలంగాణ ఎవరి జాగిరి కాదని నాయకులు అన్నారు. కార్యక్రమంలో నాయకులు బార్లయాకుబ్, కాగితల జయశంకర్, హరిదాస్యం, సురేష్, ప్రభాకర్, ఆనిశెట్టి సతీష్, తోట రమేష్, రవీందర్, గుప్త, దుబ్యాలా కృష్ణ, మామిండ్ల రామన్న, చీకటి రాజు, ఈశ్వరచారి, సురేందర్, రంజిత్, అనిల్, కుమార స్వామి పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

**పరకాల, ప్రభాతవార్త**

తెలంగాణ పంచాయితీరాజ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం పరకాల సమితి యూనిట్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ కమిటీ జిల్లా అధ్యక్షుడు చాగంటి రవి తెలిపారు. అధ్యక్షుడిగా సారంగపాణి, అసోసియేట్ అధ్యక్షునిగా కొత్తపల్లి సదానందం, ఉపాధ్యక్షులుగా వనజ రాణి, ప్రధాన కార్యదర్శిగా కోమ రాజు, అశోక్, సంయుక్త కార్యదర్శిగా నేరెళ్ల విజయ్ కుమార్, కో-ఆప్షన్ సభ్యులుగా జ్యోతి, శ్రీదేవిలను కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికల అధికారిగా నేరెళ్ల వెంకటేశ్వర్లు వివరించగా ఎన్నికల పరిశీలకులుగా ఎస్. కె సందాని వ్యవహరించారు. ఈ కమిటీ మూడేళ్ల పాటు కొనసాగుతుందని రవి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘాల కలిసి పని చేస్తూ తమ హక్కుల సాధనకై పాటుపడాలని కోరారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి అభినందనలు తెలిపారు.

# గురిజాల గ్రామంలో గోధాంను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నర్సంపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
గురిజాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 36 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంను శనివారం ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొని ప్రారంభోత్సవం చేశారు.అనంతరం 2023 మార్చి నెలలో సంభవించిన అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు గురిజాల క్లస్టర్ వేదికగా మొత్తం 855 నష్టపరిహారం(ఇన్పుట్ సబ్సిడీ) చెక్కులకు గానూ 1 కోటి 20 లక్షల 92 వేల రూపాయలను బాధిత రైతులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ యేడాది మార్చి,ఏప్రిల్ నెలల్లో వడగండ్లు,అకాల వర్షాలు రైతులను తీవ్రస్థాయిలో దెబ్బతీశాయి.అప్పుడు ప్రధానంగా వరితో పాటు మామిడి,మక్క,కూరగాయలు,ఇతర ఉద్యాన పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోగా,ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించారు.మొదటిసారి విడుదల చేసిన నష్ట పరిహారం ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమైంది.తాజాగా రెండోసారి పంట నష్టపరిహారం విడుదల చేసింది.దీంతో రైతులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.గతంలో ప్రకృతి వైపరిత్యాలతో పంటలు దెబ్బతింటే పరిహారం గురించి పట్టించుకునే నాథుడే లేడని,కానీ స్వరాష్ట్రంలో తక్షణమే సాయం అందుతుంది అన్నారు.గతంలో ఎకరాకు 10 వేల పరిహారం ఏ ప్రభుత్వాలూ ఇవ్వలేదని,రైతుల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ ఇంత పెద్ద మొత్తంలో సాయం అందుస్తున్నారని తెలిపారు.కష్టాల్లో ఉన్నప్పుడే ఆదుకుంటే రైతుకు ధైర్యంగా ఉంటుందని,గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా కుంటుపడిన వ్యవసాయాన్ని గాడిలో పెట్టాలనే వారి ఆలోచన విధానం చాలా గొప్పదని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఎంత కష్టమైనా రైతులకు అండగా నిలిచి ఆదుకుంటామని కేసీఆర్ చెప్పిన మాటలు తమకు మరింత ఆత్మైస్థైర్యాన్ని పెంచాయని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎంపీపీ, జెడ్పిటీసీ, మండల పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ చైర్మన్, డైరెక్టర్స్, రైతు సమన్వయ సమితి బాధ్యులు, స్థానిక సర్పంచ్, ఎంపిటిసి, ఇతర ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# కార్యాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీలు

**-కార్యాలయ గోడకు వినతిపత్రం ఇస్తున్న యవత**



**నల్లబెల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే ప్రజలకు సంబంధిత శాఖ అధికారులు అందుబాటులో లేక ఖాళీ కుర్చీలుగా కార్యాలయం కనబడడంతో ఆవేదన వ్యక్తం చేసిన యువత కార్యాలయ గోడకు వినతి పత్రం ఇచ్చి తమ నిరసనను తెలియజేసిన సంఘటన మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు చోటు చేసుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన యువత మాసంపల్లి అఖిల్, కనకం ప్రవీణ్, మాటూరి హరీష్, మైలగాని హరీష్‌లు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల ప్రజలతో పాటు మండల కేంద్రానికి చెందిన వ్యక్తులు తమ తమ సమస్యల పరిష్కారం కోసం ఎంపీడీవో కార్యాలయంకి వెళ్లిన సమయంలో తరచుగా అధికారులకు ఖాళీ కూర్చిలు కనపడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేవారు.దీనిపై కార్యాలయ గోడలపై ఉన్న అధికారుల ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో ఏ అధికారికి మా సమస్య చెప్పుకోవాలని వారు వాపోయారు. దీంతో వారి సమస్యల పరిష్కరించాలి అని కోరుతూ ఎంపీడీవో కార్యాలయ గోడకు వినతి పత్రాలు ఇచ్చి తమ నిరసనను తెలిపారు.దీనిపై కార్యాలయ గోడలపై ఉన్న అధికారుల సెల్ నెంబర్లకు ఫోన్ చేసినప్పటికీ ఆ ఫోన్లు పనిచేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికూనా సంబంధిత ఉన్నతాధికారులు ఈ కార్యాలయ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకొని ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని వారు కోరారు.నేను సెలవుల్లో ఉన్నాను ఎంపీడీవో విజయ్ కుమార్ పై సమస్యపై ఎంపీడివో విజయ్ కుమార్‌ను ఫోన్ ద్వారా వివరణ కోరగా తాను అనారోగ్యంతో ఉండడం చేత రెండు రోజులు సెలవు తీసుకోవడంతో పాటు మండల పంచాయతీ అధికారి సైతం సెలవుల్లో ఉన్నట్టు తెలిపారు.సూపర్‌ండెంట్ అబిద్ అలీ జూనియర్ పంచాయతీ అధికారుల జీతభత్యాల కోసం సంబంధిత జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఎస్‌టిఓ కార్యాలయానికి వెళ్లి పనులు చక్కదిద్దే అదనపు పనుల్లో ఉన్నట్టు పేర్కొనడంతో పాటు సీనియర్ అసిస్టెంట్ కార్యాలయ విధుల్లో ఉన్నారు.జూనియర్ అసిస్టెంట్ సైతం సెలవులో ఉన్నట్లుగా ఆయన తెలిపారు.మిగతా సిబ్బందిలో ఆలస్యంగా వచ్చిన సిబ్బందిపై ఉన్నతాధికారుల ఆదేశానుసారం నోటీసులు అందించి చర్యలు చేపడతామని స్థానిక ఎంపీడీవో విజయ్ కుమార్ తెలిపారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల పక్షపాతి

**-మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎల్లప్పుడు దళితుల పక్షపతిగానే ఉంటాడని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామంలో మాల మమానాడు అత్యవసర సమావేశం మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు కడగండ్ల అశోక్ రావ్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విష్ణు మాట్లాడుతూ దళితుల సాధికారత కోసం మన ముఖ్య మంత్రి ఎంతో మేధో మథనం చేసి,దళిత బంధు పథకం లాంటి బృహత్తర కార్యక్రమాన్ని పెట్టడన్నారు.మొదటి విడత దళిత బంధు పథకంలో నియోజకవర్గానికి 100 మందికి సఫలంగా అమలు జరపటం,మరియు ఈ ఆర్థిక సంవత్సరంలో 118 అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 1100 మంది దళిత లబ్ధిదారులకు ఇక్కొక్కరికి 10 లక్షల రూపాయలు ఇవ్వడం అనేది చారిత్రకమైన అంశమని అన్నారు.అలాగే నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజకవర్గ దళిత సామాజిక వర్గ అభివృద్ధి కోసం నిస్వార్థంగా పని చేస్తున్నారని దళిత ప్రజలు పెద్దికి రుణపడి ఉంటారని అన్నారు.ఇప్పటికైనా దళితులపై చిత్తశుద్ధి ఉంటే దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో దలిత బంధు పథకాన్ని అమలు చేసి దళితుల అభివృద్ధికి తోడ్పడాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు కడగండ్ల యాకయ్య, కనుకుల శ్రీను, చెదలు శ్రీను, జక్కుల సాంబయ్య, వేణు, సంపత్, కనుకుల సాలయ్య, నర్సయ్య, భూపెల్లి ప్రసాద్, దోమ సంపత్, కనుకుల కరుణాకర్, కనుకుల బాబు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి అండగా కేసీఆర్ ప్రభుత్వం

**-అర్హులైన 41 మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్ పంపిణీ**



**నర్సంపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
దివ్యాంగుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.వరంగల్ జిల్లా సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 41 మంది అర్హులైన దివ్యాంగులకు ట్రై సైకిల్స్,ఉచిత పరికరాలను శనివారం నర్సంపేట క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, టివిసిసి చైర్మన్ కె వాసుదేవ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.శనివారం నియోజకవర్గంలోని 41 మంది దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటివ్ ట్రై సైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. ఒక్కో బ్యాటరీ ఆపరేటివ్ ట్రై సైకిల్‌కు రూ.42 వేలు వెచ్చిస్తున్నమన్నారు.తెలంగాణలో దివ్యాంగులకు పింఛన్ ఇస్తున్న మాదిరిగా దేశంలో ఎక్కడైనా ఇస్తున్నారా? ఇటీవలే 3000 ఉన్న పింఛన్‌ను 4000 పెంచి అందచేస్తున్నామని అన్నారు.కనీసం వెయ్యి రూపాయలకు మించి పింఛన్ ఇస్తున్న రాష్ట్రం దేశంలో ఉన్నదా?ప్రదాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా దివ్యాంగులకు ఇచ్చే పింఛన్ 1000 రూపాయలు దాటలేదు గదా అన్నారు.తెలంగాణ ప్రభుత్వ హయాంలో వంద శాతం ఉచితంగా బ్యాటరీ ట్రై సైకిళ్లను దివ్యాంగులకు అందజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి ఫ్లోర్ లీడర్, ఎంపిపిలు, జెడ్పిటిసిలు. ఐసిడిఎస్, డిడబ్ల్యూఓ, అలీం, కో సంస్థ ప్రతినిధులు, జాగృతి దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, డివిజన్ నాయకులు, అంగన్వాడీ రాష్ట్ర నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## కేంద్ర సహాయము లేకుంటే రాష్ట్ర ప్రగతి సాధ్యం కాదు

**-మాజీ ఎమ్మెల్యే రేవూరి**



**నల్లబెల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
5 లక్షల కోట్ల అప్పులతో కూరుకుసపోయిన తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేయూత, సహాయం లేకుంటే రాష్ట్ర ప్రగతి సాధ్యం కాదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బీజెపీ రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆసరవెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీలకు చెందిన యువ కార్యకర్తలు రేవూరి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు.పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆయన ఆహ్వానించారు.ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం మిగులు బడ్జెట్‌తో ఉన్నప్పటికీ ఉద్యమ పార్టీ పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ వేలకోట్ల అప్పులను చేసి రాష్ట్ర అభివృద్ధి చేయడంలో విఫలమయ్యాడని ఆయన దుయ్యబట్టారు. ఉద్యోగస్తులకు జీతాలను ఇవ్వలేని పరిస్థితికి రాష్ట్రాన్ని దిగదార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ అయిన మోడీ ప్రదాని బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుంది అన్నారు.ఇటు రాష్ట్రంలో అటు దేశంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు.అవినీతి పాలన కొనసాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దదించి బిజెపి ప్రభుత్వానికి మద్దతు పలకాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షుడు నల్లబెల్లి సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శి వల్లే రమేష్, ఉపాధ్యక్షుడు శక్తి కేంద్ర ఇన్చార్జి వేముల రాజు, బేతి కర్ణాకర్, బీజేవైఎం జిల్లా ప్రదాన కార్యదర్శి పెంచాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్ట పరిహారం చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**నర్సంపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
రైతులకు నష్టపరిహారం చెక్కులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పంపిణీ చేశారు.మాదన్నపేట క్లస్టర్ గ్రామాలు పర్శ్యా నాయక్ తండా, నాగుర్లపల్లి, బానోజి పేట, చంద్రయ్యపల్లి, రాజేశ్వరపల్లి గ్రామాలు కలిపి మొత్తం 1383 చెక్కులకు గానూ 1 కోటి 20లక్షల 31వేల రూపాయలను మార్చి నెలలో కురిసిన వడగండ్ల వానాల కారణంగా నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం (ఇన్పుట్ సబ్సిడీ) చెక్కులను శనివారం మాదన్నపేట రైతు వేదికగా బాధిత రైతులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎంపీపీ, జెడ్పీటీసీ, మండల పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ చైర్మన్, డైరెక్టర్స్, రైతు సమన్వయ సమితి బాధ్యులు, స్థానిక సర్పంచ్, ఎంపిటిసి, ఇతర ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన దొంతి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
మండలంలోని మామిండ్ల వీరేపల్లి గ్రామా నికి చెందిన పొన్నాల రవి తల్లి రాజమ్మ ఇటీవల మరణించగా ఆ కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ సభ్యులు దొంతి మాధవరెడ్డి శనివారం పరామర్శిం చారు.అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజే శారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి మండల ఏర్పాటుతో అభివృద్ధి

**ఉద్యమానికి ఎమ్మెల్యే సీతక్క మద్దతు**

**జాక్ పోరాటంతోనే మండలం ఏర్పాటు**

**కాంగ్రెస్ పార్టీ మండల నాయకురాలు, భూపాల్‌నగర్ మాజీ సర్పంచ్ విజయ సజన్ లాల్**



ములుగు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : మల్లంపల్లి మండలం ఏర్పాటుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకురాలు, భూపాల్ నగర్ మాజీ సర్పంచ్ విజయ సజన్ లాల్ అన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మల్లంపల్లిని మండలంగా ప్రకటించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏన్నో ఏళ్లుగా మల్లంపల్లి ప్రాంత ప్రజలు మండలం కావాలని కోరుతూ ఉద్యమం చేపట్టారని ఆమె తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు చేపట్టిన ఉద్యమానికి ములుగు ఎమ్మెల్యే సీతక్క తన సంపూర్ణ మద్దతు ప్రకటించారని, అసెంబ్లీలో సైతం మండలం ఏర్పాటు విషయాన్ని లేవనెత్తారని, దీనితో స్పందించిన ప్రభుత్వం ఎట్టకేలకు మండలం ప్రకటించిందని పేర్కొన్నారు. మల్లంపల్లి మండలం ఏర్పాటు ఉద్యమంలో సీతక్కతో పాటు అన్ని రాజకీయ పార్టీలు రాజకీయా లకతీతంగా కృషి చేశారని, ప్రధానంగా జాక్‌గా ఏర్పడి మండలం ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మండలం ఏర్పాటు ప్రకటనతో కలెక్టర్ ఇలా త్రిపాఠి అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవాలని ప్రకటించారని ఆమె అన్నారు. ములుగు మండల కేంద్రం నుండి చివరి గ్రామాలకు సుమారు 20 కిలోమీటర్ల దూరం ఉంటుందని, దీనితో ప్రజలు ములుగు వెళ్లాలంటే ఇబ్బంది పడే వారని విజయ సజన్ లాల్ తెలిపారు. వీలైనంత త్వరలో మల్లంపల్లి మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఏరా ్పటు చేసి, ప్రజలకు పాలనపరంగా సౌలభ్యం కల్పించాలని ఆమె అధికారులను కోరారు.

## వెంకటాపూర్‌లో కాంగ్రెస్ గ్యారంటి పథకాల ప్రచారం

**కాంగ్రెస్ తోనే తెలంగాణ అభివృద్ధి**

**కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు రాజేందర్ గౌడ్**

ములుగు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలు ప్రవేశపెట్టిందని కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాల కార్యక్రమం మండల అధ్యక్షులు చెన్నోజు సూర్య నారాయణ ఆధ్వర్యంలో శుక్ర వారం చేపట్టారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, ములుగు అభ్యర్థి సీతక్కను గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ. 5 లక్షలు, ఇంటి స్థలం లేని వారికి 250 గజాల స్థలం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం, విద్యార్థుల ఉన్నత చదువులకు రూ. 5 లక్షల వరకు ఆర్థిక సహాయం, గృహజ్యోతి పథకంలో ప్రతి మహిళకు నెలకు రూ. 2500 లు, ప్రతి ఇంటికి నెలకు 200 ల యూనిట్ల వరకు కరంటు ఉచితం, ఎస్సీ ఎస్టీలకు బ్యాంకు ఖాతాతో సంబంధం లేకుండా రూ. 12 లక్షలు పూర్తి సబ్సిడీ, ఎస్సీ ఎస్టీలకు రూ. 6 లక్షల



రూపాయలతో ఇల్లు నిర్మిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మిల్లూరి ఐలయ్య, ఎంపీటీసీ జంగిలి శ్రీలత రవి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి సీనియర్ నాయకులు దూలం సంపత్, సాంబయ్య, జకీర్ పాషా, రాజిరెడ్డి, గణపతి, రాజు, చేరాలు, రాజ్ కుమార్, రాజబాబు, సుదర్శన్, సురేందర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు ఎంపిక పారదర్శకంగా జరగాలి

**-అడిషనల్ కలెక్టర్ వెంకన్న**



ఏటూనాగారం రూరల్ ప్రభాతవార్త: ములుగుజిల్లా వ్యాప్తంగా దళిత బంధు పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని ములుగుజిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు వెంకన్న అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాల వారిగా మంజూరైన లబ్ధిదారుల వివరాలు సర్వే చేస్తున్న క్రమంలో శనివారం ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండల కేంద్రంలో గల ఆరో వార్డులో స్థానిక గ్రామపంచాయితీ అధికారులు దళితబంధు అర్హులైన లబ్ధిదారుల వివరాలు ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహిస్తుండడంతో అకస్మాత్తుగా ములుగు అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. సర్వే నిర్వహణ తీరు పూర్తి వివరాలు సేకరించారు. అధికారులకు పలు సూచనలు సలహాలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సంధ్యారాణి, జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్, గ్రామ పంచాయితీ కార్యదర్శి రమాదేవి, బిల్ కలెక్టర్లు సర్వ వెంకన్న, లక్ష్మణ్, సిబ్బంది రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల గడప గడపకు విస్తృత ప్రచారం

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, మండల అధ్యక్షులు చిటమట రఘు సూచనల మేరకు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగిరి మధుబాబు, మండల సహాయ కార్యదర్శి ఈసం జనార్ధన్ మరియు మండల ఎస్టీ సెల్ సహాయ కార్యదర్శి సోనప కిరణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను ఏటూరునాగారం మండల కేంద్రంలోని రాంపూర్ గ్రామంలో 6 గ్యారెంటీ పథకాలను గడప గడపకు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మంచి జరుగుతుందని మండల కాంగ్రెస్ నాయకులు ప్రజలకు తెలియజేశారు.

## తాడ్వాయి పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డీఎస్పీ



తాడ్వాయి ప్రభాతవార్త: ములుగు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఎన్. రవీందర్ ఎస్ ఎస్ తాడువాయి పోలీస్ స్టేషన్‌ని తనిఖీ చేసి స్టేషన్ రికార్డ్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పసరా సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ ఎస్ఎస్ తాడువాయి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఓంకార్ యాదవ్, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్‌పి పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ..సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. రాబోయే ఎన్నికలను సజావుగా జరిగే విధంగా సిబ్బంది అందరూ పటిష్టంగా విధులు నిర్వర్తించాలని మేడారం జాతర సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని మావోయిస్టుల సమాచారం కొరకు నిఘా పెట్టాలని ప్రజలు ఎవరైనా తీవ్రవాద కార్య కలాపాలకు పాల్పడినట్లయితే వారి సమాచారం సేకరించాలని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని తెలియజేస్తూ పోలీస్ సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది.

## మల్లూరు నరసింహస్వామి వారి ఆలయ హుండీలు లెక్కింపు ఆదాయం రూ.7,33,519

మంగపేట రూరల్ ప్రభాతవార్త: మల్లూరు శ్రీహేమాచల లక్ష్మి నృసింహస్వామి వారికి భక్తులు సమర్పించినా కానుకల మొక్కుబడి హుండీలు 19/5/2023 నుండి 29/9/23 వరకు అనగా 132 రోజుల హుండీల మొత్తం 8, లెక్కింపు చేయగా రూ.7,33,519 అక్షరాల ఏడు లక్షల ముప్పై మూడువేల ఐదు వందల పంతొమ్మిది రుపాయలు ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో పరిశీలకులుగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ సహాయక కమిషనర్ కార్యాలయం వరంగల్ నుండి, ఎం.అనిల్ కుమార్, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎస్. సత్యనారాయణ, ఆలయ చైర్మన్ ముకుందం, కమిటీ సభ్యులు, రాజేష్, నర్సింహారావు, ఆలయ అర్చకులు, సిబ్బంది, శ్రీవారి సేవా సమితి మణుగూరు, మహబూబాబాద్ వారు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## దళిత బంధు ఎంపిక పారదర్శకంగా నిర్వహించండి

ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త: ములుగు జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకం లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను సమగ్ర సర్వే నిర్వహించి పారదర్శకంగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ వెంకన్న శనివారం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ములుగు జిల్లా వ్యాప్తంగా శనివారం ఆయా మండలాల్లోని గ్రామాల వారిగా మంజూరైన లబ్ది దారుల వివరాలను చేపట్టేందుకు సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని 6వ వార్డులో స్థానిక గ్రామ పంచాయతి అధికారులు అర్హులైన దళిత బంధు లబ్ది దారుల వివరాలను ఇంటింటి సర్వే నిర్వహిస్తుండగా, అడిషనల్ కలెక్టర్ వెంకన్న సర్వే తీరును పరిశీలించి నిర్వహణ పై పూర్తి వివరాలు సేకరించారు. అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యా రాణి, జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవి, బిల్ కలెక్టర్ సర్వ వెంకన్న, లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పథకాలే అభ్యర్థులను గెలిపిస్తుంది

**గడప గడపకూ కాంగ్రెస్**

**తెలంగాణా ఇచ్చిన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి**



మంగపేట సెప్టెంబర్30, ప్రభాతవార్త: తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అధిక మెజారిటీతో గెలుస్తారని, సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, ఖార్గే ఇచ్చిన 6హామీలు బీఆర్ఎస్ గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య అన్నారు. శనివారం కమలాపురం, మంగపేట, బోరునర్సా పురం, మల్లూరు ఇతర గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించారు. ఇంటింటా తిరు గుతూ కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటీ కార్డులను అమలు చేస్తామని గతంలో కూడా ఇచ్చి హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందిందని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతు కుటుంబాలకు ఋుణమాఫీ చేశారని సీఎం కేసీఆర్ రైతులకు ఋుణమాఫీ చేస్తానని ప్రకటించి గెలిచి 9సంవత్సరాలు అవుతున్నా ఎంత మందికి ఋుణమాఫీ చేశారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియాగాంధీకి బహుమతిగా ఇద్దామని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిస్తే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేస్తామని సోమయ్య హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి పూజారి సురేందర్‌బాబు, బీసీసెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావు, ఎస్టీసెల్ జిల్లా కార్యదర్శి లావుడ్య శ్యాంలాల్, జిల్లా కార్యదర్శి తూడి భగవాన్‌రెడ్డి, మండల మహిళా ప్రధాన కార్యదర్శి చింత చంద్రావతి, సీనియర్ నాయకులు బండమీద వెంకన్న, పడమటింటి శ్రీనివాసరావు, ఆత్మీరా రాజు, తాలూకా సంపత్, యూత్ నాయకుడు గూదూరు రంజిత్, కోల శివ, తోట అశోక్ మెడిపల్లి శేషికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడికి పితృవియోగం

**పరామర్శించిన జడ్పీ చైర్మన్ నాగజ్యోతి**



ములుగు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : ములుగు మండలంలోని మహ్మద్ గౌస్ పల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ పాలెపు శ్రీనివాస్ తండ్రి రాజమల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి గ్రామానికి చేరుకొని రాజయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆమె వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్, మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కురవి వీరభద్రున్ని దర్శించుకున్న హైకోర్టు జడ్జి





కురవి, సెప్టెంబర్30, ప్రభాతవార్త: మండలకేంద్రంలోని భద్రకాళిసమేత వీరభద్రస్వామిని హైకోర్టు జడ్జి ప్రియదర్శిని సతీసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో, మంగళవాయిద్యాల నడుమ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ ఈవో, సిబ్బంది శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్‌శర్మ, పెనుగొండ రమేష్, శివుడు, శ్రీనివాస్, విజయ్, పుణ్యమూర్తి, ఆలయ సిబ్బంది నవీన్, మహేష్, తిలక్, మహబూబాబాద్ జిల్లా కోర్టు జడ్జి చంద్రశేఖరప్రసాద్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి ములుగు బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

- సిఎం కేసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం
- కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో 300 మంది చేరిక
- కేసిఆర్ అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌లో చేరుతున్న ప్రజలు
- ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, రెడ్కో చైర్మన్
- ఏరువా సతీష్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్



ములుగు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రాభివృద్ధి సిఎం కేసిఆర్‌తోనే సాధ్యమవుతుందని ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ములుగు మండలంలోని రామచంద్రాపురం, అబ్బాపురం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నుండి శనివారం సుమారు 300 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్, ములుగు మండల ఎన్నికల ఇంచార్జీ ఏరువా సతీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌తో కలిసి నాగజ్యోతి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ చేపడుతున్న అభివృద్ధిని చూసి బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి పలువురు చేరుతున్నారని తెలిపారు. తెలంగాణ వచ్చాక తొమ్మిదేళ్ల పాలనలో కేసిఆర్ చేపట్టిన అభివృద్ధి ఫలాలు సబ్బండ వర్గాల ప్రజలకు అందాయని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు గడ్డమీద గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని నాగజ్యోతి ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు పోరిక రాజేందర్, నాయకులు పిట్టల బిక్షపతి, భూక్య సారయ్య, అజ్మీర మోతీలాల్, కొలిపాక రవి, ఒరుగంటి అజయ్, గోరంట్ల రాజు, ఎస్‌కే ఖదీర్, రాజు, రుద్రారపు సునీత, ఇనుగుల రాధమ్మ, సామల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అబ్బాపూర్‌లో గ్రామంలో బిఆర్ఎస నాయకులు వేముల బిక్షపతి కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు సవరిలా, ఆకుతోట సంపత్, మోడెం రాజేంద్ర ప్రసాద్, యార సుమన్, బూన వరమేష్, సుంకరి చొక్కారావు, గాదె రాజు, సముద్రాల సదయ్య, ఒడెల యాదగిరి, నల్లెల జితెందర్, తప్పట్ల మల్లయ్య, అన్నబోయిన లలిత, ఒరుగంటి యాదక , సింగరి ప్రమీల, కలువల భద్రమ్మ, రాస సుమన్, చొప్పదంటి బొందమ్మ, చిక్కుల రాజు, చిక్కుల రఘు, బూన నాగరాజు, సముద్రాల రవి, ఒడెల సదయ్య, ఆరెపల్లి కిషన్, వేముల కుమార్, గోనె రాజయ్య, జంగిలి మొగిలి, జంగిలి ప్రదీప్, అనంతగిరి రఘుపతి, తప్పట్ల, రంజిత్, తప్పట్ల చింటూ, చెక్క రవి, పల్లెబోయిన రవీందర్, చొప్పదంట్ల కుమార్, బయిని నగేష్, కలువల కమల లతో పాటు సుమారు 200 మంది, బిఆర్ఎస్ మండల నాయకులు వేములపల్లి బిక్షపతి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉయ్యాల రాజయ్య, సర్పంచ్ గండి కల్పన కుమార్ ల ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. కాగా ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు వేములపల్లి బిక్షపతి, సానికొమ్ము రమేష్ రెడ్డి, ఆకుతోట చంద్రమౌళి, అబ్బాపూర్, ఉయ్యాల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పల్లా సాకారంతో మండలానికి సాగునీరు

- పైపు లైన్ ద్వారా సాగు నీరు విడుదల చేసిన పల్లా
- వేలేరు మండలానికి, చుట్టూ ప్రక్కల గ్రామాలకు సాగునీరు
- హర్షం వ్యక్తం చేసిన రైతులు, మండల ప్రజాప్రతినిధులు

వేలేరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: వేలేరు మండలంలోని గుండ్లసాగర్ గ్రామ శివారులో ఎగువప్రాంతాలకు సాగునీరు అందించే పైపు లైన్ ద్వారా నీటిని ఎమ్మెల్సీ, తెలంగాణ రాష్ట్రరైతుబంధు సమితి అధ్యక్షులు డా పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని శనివారం విడుదల చేసారు. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ నీళ్ళ, నిధులు, నియమకాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఎకరం తడిసేలా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, స్టేషన ఘన్పూర్ నియోజకవర్గంలో ఎగువ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు నిధులు మంజూరు చేసారని, ఎగువ ప్రాంతాలకు సాగునీరు వచ్చిందన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు, మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వేలేరు మండలంలోని పలు గ్రామాలకు ఫిబ్రవరిలో మంత్రి కేటీఆర్‌తో సోడశపల్లి లో శంకుస్థాపన చేయగా ఆరు మాసాల్లోనే పైపులైన్ పూర్తి చేసి నీటిని విడుదల చేయడం జరిగిందని ఈ పైపులైన్ ద్వారా వేలేరు, లోక్యతండా, మిరవకుంట తండా, చింతలతాండ, ఎర్రబెల్లి, ధర్మసాగర్ మండలంలోని ముప్పారం, నారాయణగిరి గ్రామాల్లోని కుంటలు, చెరువులకు సాగునీరు అందుతుందని తెలిపారు. కన్నారం గ్రామం చెరువులోకి నీరు అందించే పైపులైన్ పనులను ఇటీవలనే ప్రారంభించామని కన్నారం నుండి పిచర, వావిళ్ళకుంటా తండా చెరువులకు వచ్చే యాసంగి వరకు సాగునీరు వస్తుందని హామీ ఇచ్చారు. సాగునీరు అందించేందుకు సహకారం చేసిన మంత్రులకు, ఎమ్మెల్యే లకు, మండల ప్రజాప్రతినిధులకు, సర్పంచ్ లకు, ఎంపీటీసీ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సమ్మిరెడ్డి, జెడ్పిటీసి చాడ సరిత, పిఎసిఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, సర్పంచుల ఫోరం వేలేరు మండల అధ్యక్షులు కాయిత మాధవ రెడ్డి, గుండ్లసాగర్ సర్పంచ్ దర్శారెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు నాయకులు, వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికాలు, ప్రజలు పాల్గొన్నారు.



# అసంక్రమిత వ్యాధులపై శిక్షణ కార్యక్రమం



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్30, ప్రభాతవార్త: జిల్లాకేంద్రంలోని ఐఎంఏ హాలులో అసంక్రమిత వ్యాదులపై పల్లె దవాఖాన వైద్యాధికారులు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ కు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి అంబరీష శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసంక్రమిత వ్యాదులైన బిపి, షుగర్, క్యాన్సర్, దయాబెటిస్‌లతో అప్రమత్తంగా ఉండాలని, దీర్ఘకాలిక వ్యాదులకు ఇంటి వద్దనే వైద్యం అందించాలన్నారు. ప్రతి ఆరోగ్య సేవను ఆయుష్మాన్‌భారత్ కోటాలో అప్‌డేట్ చేయాలన్నారు. నేటి జీవన విధానంలో శారీరక శ్రమ లేకపోవడం వల్లనే మానసిక రుగ్మతలకు గురవుతూ షుగర్, బిపి, క్యాన్సర్ వంటి వ్యాదుల బారిన పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఒ డాక్టర్ రాజకుమార్, డాక్టర్ సురేష్, వైద్యులు శ్రావణ్, మానస, శ్రీనివాస్, కెవి రాజు, రాజ్‌కుమార్, రుక్మద్దిన్, పల్లెదవాఖాన వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే అధిక లాభాలు

- జిల్లా కలెక్టర్ శశాంక



మరిపెడ, సెప్టెంబర్30, ప్రభాతవార్త: రైతులందరు ఐక్యమత్యంగా ఉంటేనే అధిక లాభాలు గడించే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. శనివారం మండలంలోని ఎడ్జర్ల గ్రామంలో మానుకోట రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వార్షిక సర్వసభ్య సమావేశానికి వ్యవసాయ సంబందిత అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సంఘం అంటేనే బాధ్యతతో కూడుకున్నదని దాని నిర్వహణ బహు కష్టమని నిర్వహణ చేపడుతున్న రైతులందరికి కృతజ్ఞతలు తెలిపారు. విత్తన ఎరువుల వినియోగంలో అవగాహన పెంచుకోవచ్చన్నారు. మార్కెట్‌ను బట్టి పంటలను సాగుచేయడం ద్వారా ఉత్పత్తులను అధిక ధరలకు విక్రయించుకునే అవకాశం ఉంటుందన్నారు. రైతులు ప్రశ్నించే గుణాన్ని అలవర్చుకోవాలని, సమిష్టిగా బాధ్యత తీసుకోవాలన్నారు. మిర్చి, మామిడి పంటలకు పెరొందిన ప్రాంతమని ఆయా పంటలకు అనుకూలంగా భూములు ఉన్నాయని జలవనరులు పుష్కలంగా ఉన్నందున అధిక ఉత్పత్తులు చేపట్టి లాభాలు గడించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రునాయక్, ఉద్యానవన అధికారి సూర్యనారాయణ, ఎంపిడివో దన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సరైన పోషణతోనే ఆరోగ్యవంతమైన సమాజం

- జిల్లా సంక్షేమ అధికారి మధురిమ

హన్మకొండ,ప్రభాతవార్త: సరైన పోషణతో ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి మధురిమ అన్నారు. శనివారం కీర్తి స్థూపం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుండి 30 వరకు పోషణ మాసం కార్యక్రమాలు జిల్లాలోని మూడు ప్రాజెక్టు పరిధి మండలాలలో గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. 6నెలలలోపు పిల్లలకు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలని పిల్లలు 0–5 ఇందు నిమిత్తం సంబందిత శాఖ అధికారులు తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని కోరారు. అలాగే తదతర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రవీణ కుమార్,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వంచ రాజ్యలక్ష్మి, వనజ, కవిత, జ్యోతి,పోషణ అభియాన్ బ్లాక్ కో-ఆర్డినేటర్ ప్రీతి, టీచర్లు పాల్గొన్నారు.

# కేయు పోలీస్ స్టేషన్‌లో వృద్ధ మిత్ర డెస్క్ ఏర్పాటు



### వయో వృద్ధులకు మరింత చేరువగా న్యాయ సేవలు

### కెయుసి ఇన్స్పెక్టర్ ఎ.అబ్బయ్య

**వరంగల్ క్రైం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**
రాష్ట్రంలో తొలిసారిగా వయో వృద్ధుల సమస్యల పరిష్కారంకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కేయుసి పోలీసన స్టేషన్‌లో వృద్ధ మిత్ర డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని కెయుసి ఇన్స్పెక్టర్ ఎ.అబ్బయ్య తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అయన మాట్లాడుతూ వయో భారంతో జీవితాన్ని కొనసాగిస్తున్న వయోవృద్ధుల పట్ల బాధ్యతాయితంగా వ్యవహారిస్తూనే, వారిలో మనోధైర్యాన్ని అందిస్తూ వారికి వచ్చే సమస్యలపై తక్షణమే స్పందించి వారి సమస్యల పరిష్కారంకై కోసం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని 2007 తల్లిదండ్రులు వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం, 2011 నియమావలిని అనుసరించి స్థానిక వయో వృద్ధులతో ప్రత్యేక కమిటీలను రూపోందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్ ఆదేశాల మేరకు శనివారం కేయుసి పోలీస్ స్టేషన్‌లో ప్రారంభించడం జరిగిందన్నారు. వయోవృద్ధులు సమస్యల పరిష్కారానికి వాళ్ళు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ప్రాధాన్యత క్రమంలో చట్టంలో పొందుపరిచిన విధంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ తగు న్యాయం చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీదామెర నర్సయ్య రిటైర్డ్ డిఎస్పి, అధ్యక్షులు సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి గోపాలపురం మాట్లాడుతూ మా సంస్థ ప్రారంభించిన నుండి చేస్తున్న కృషి ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిసారిగా కేయుసి పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధ మిత్రను ఏర్పాటు చేయడం హర్షించ దగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా సిపి రంగనాథ్, డిసిపి ఎం.ఎ భారీ, ఏసీపీ కిరణ్ కుమార్, ఎస్ హెచ్ ఓ అబ్బయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం నుండి సూపరిండెంట్ లక్ష్మీకాంత రెడ్డి, సీనియర్ నిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి గౌరవ సభ్యులు సింగరేణి, పోస్టల్, ఎన్ టి పి సి, ఆల్ పన్షనర్స్ అసోసియేషన్, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి : పల్లాకు వినతి

**వేలేరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**
వేలేరు మండలంలోని షోడశ పల్లి గ్రామంలోని ఎమ్మెల్సీ, తెలంగాణ రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డికి అయన నివాసంలో తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల శ్రీనివాస్ తమ 26 వేల ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని శుక్రవారం సాయంత్రం వినతి పత్రం అందజేశారు. సీఎం కేసీఆర్ దృష్టికి తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే విధంగా తమ సమస్యను తీసుకొని వెళ్లి తమ ఆద్యోగాలను రెగ్యులరైజ్ చేసే విదంగా కృషిచేయాలని, రెగ్యులరైజ్ కు సమయం అవసరం అనుకుంటే తెలంగాణ రాష్ట్రంలోని 26వేల మంది సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులకు వెంటనే మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని కోరారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉద్యోగులకు హామీ ఇస్తూ మీ సయస్య మాకు తెలుసని పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.



## చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి రైతు బజార్

**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం జరిగిన నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులతో విద్యార్థి రైతు బజార్‌ను పాఠశాల ప్రధానోపాధ్యయుడు అచ్చ సుదర్శన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాలస్వామి,చర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాశ్‌రావు హాజయి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగులో రైతుల కష్టాలు,క్రయవిక్రయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వారికి డబ్బు విలువ తెలిసేందుకు కూరగాయల మార్కెట్‌పై చక్కని అవగాహన కలిగించేందుకు ఈ విద్యార్థి రైతు బజార్ ఉపయోగపడుతుందని అన్నారు.ఈ రైతు బజార్‌కు తల్లిదండ్రులను ఆహ్వానించడం వారు కూరగాయలు కొనుక్కొని ఇంటికి తీసుకెళ్ళడం నిజమైన రైతు బజారును తలపించింది.ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్,నిగ్గుల శ్రీదేవిలను అభినందించారు.ఈ కార్యక్రమంలో జ్యోతి బాబురావు, ఎస్ఎంసి చైర్మన్ అమ్మ హారిక పాల్గొన్నారు.

## కౌకొండలో ఆయుష్మాన్‌భవ కార్యక్రమం

**నడికూడ,ప్రభాతవార్త:**
పరకాల పట్టణ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెల్లంపల్లి పరిధిలో గల కౌకొండ గ్రామంలో సర్పంచ్ మేకల రమేష్ ఆద్వర్యంలో జరగిన గ్రామ సభలో ఆయుష్మాన్ భవ కార్యక్రమం చేపట్టారు.ప్రతి ఒక్కరు ఆయుష్మాన్ భవ కార్డు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముక్కెర సురేష్,ఏఎన్ఎమ్ సులోచన,సునీత హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వర శర్మ విద్యాసాగర్ ఆశాలు లీల,లలిత పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి

### నియమాల అతిక్రమిస్తే అనర్థాలను స్వాగతించినట్లే

### వరంగల్ ట్రాఫిక్ ఎసిపి ఎం.భోజరాజు



**వరంగల్ క్రైం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**
రోడ్డు భద్రత నియమాలు వాహనాలు నడిపే క్రమంలో ప్రతీ ఒక్కరూ తప్పక పాటించాలని వరంగల్ ట్రాఫిక్ ఎసిపి ఎం.భోజరాజు అన్నారు. శనివారం వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో ఆదర్శ మారుతీ సుజుకి డ్రైవింగ్ స్కూల్ వరంగల్ ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ ఎసిపి ఎం.భోజరాజు మాట్లాడుతూ విద్యార్థులకు రోడ్డుపై భద్రత అవగాహనా డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, వితౌట్ డ్రైవింగ్ లైసెన్స్, ట్రిపిల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, వాహన పార్కింగ్ గురించి మొదలగు అంశాలను విద్యార్థులకు వివరించారు. రోడ్డుపై ట్రాఫిక్ నిబంధనలను పాటించినప్పుడే. భద్రత, భరోసా ఉంటుందని లేకుంటే అనార్ధాలను ప్రమాలను స్వాగతించినట్లే అన్నారు. రోడ్లపైన వాహనం నడిపేటప్పుడు అజాగ్రత్తగా ఉండకుండా జాగ్రత్త వహించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకు అవగాహనా కల్పించడం చాల అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ట్రాఫిక్ సిఐ ఎం.సీత రెడ్డి, కాజీపేట్ వరంగల్ సిఐ కె.సుజాత, వరంగల్ సిఐ ఎం.వెంకన్న, ఆదర్శ మారుతీ సుజుకి డ్రైవింగ్ స్కూల్ మేనేజర్ జన్ను శ్యామ్, ఫార్మసీ ప్రిన్సిపాల్ సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, ఫార్మసీ, విద్యార్థులు ఫ్యాకల్టీ, డ్రైవింగ్ స్కూల్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

## మత్స్య పరిశ్రమ సంక్షేమానికి 5వేల కోట్లు కేటాయించాలి



**ఖిలా వరంగల్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**
మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి అన్ని రాజకీయ పార్టీలు ప్రతి సంవత్సర బడ్జెట్లో 5వేల కోట్లు మేనిఫెస్టోలో ప్రకటించాలని, జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో సీట్లు కేటాయించాలని తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ అన్నారు. కుమార్ పల్లి చేపల మార్కెట్ వద్ద మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 03చలో మత్స్యభవన్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్ అద్వర్యంలో జరిగిన సమావేశం గొడుగు వెంకట్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో చట్టసభల్లో సీట్లు పొందే విధంగా, బడ్జెట్లో నిధులు కేటాయించే విధంగా అన్ని రాజకీయ పార్టీలను నిలదీయాలని అక్టోబర్ 3న పెద్ద సంఖ్యలో జిల్లాలోని మత్స్యకారులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మత్స్యకార సొసైటీకి 10 లక్షలు, మహిళా మత్స్య సొసైటీకి 5లక్షల ఆర్థిక సహకారం అందించాలని అన్నారు. మత్స్యకారుడు లేదా మత్స్య మహిళా మరణిస్తే తక్షణ ఆర్థిక సహాయం లక్ష రూపాయలు, తీవ్ర గాయాలు నిండిన అయితే 50 వేలు ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని 50 సంవత్సరాలు నిండిన వ్యక్తికి ప్రతినెల 5వేల వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్ ముదిరాజ్, జిల్లా సహాయ కార్యదర్శి నీలం భానుచందర్, చంద్రగిరి అనితాదేవి, జిల్లా నాయకులు కుమారక్క, వెంగళ సమ్మక్క, సురేందర్, స్వామి, మిట్టపల్లి ఉపేంద్ర, లాడే విజయ, పిట్టల సక్కమ్మ, ఇప్ప సుధీర్, బాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**పెద్దవంగర, సెప్టెంబర్30, ప్రభాతవార్త**
మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కుతుందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. శనివారం మండలంలోని చిట్యాల గ్రామంలోని ఎల్కచెరువు, తూర్పుచెరువులలో 1లక్ష 62వేల చేపపిల్లలను ముదిరాజ్ కులస్థులతో కలసి చెరువులో వదిలారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ ఉచితంగా చేప పిల్లలను పంపిణి చేయడం ద్వారా మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాడన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముదిరాజ్‌ల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని అంతేగాకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో ముదిరాజ్‌లకు గుడి నిర్మాణ పనులు, కమ్యూనిటి హాల్‌లు మంజూరి చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, రాపోలు సుదర్శన్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పులుగుజ్జు శ్రీధర్, పిట్టల వెంకన్న, రాములు, శ్రీనివాస్, యాకయ్య, వెంకన్న, అంజయ్య, స్వరాజ్యం, నరేష్, నాగయ్య, జగదీష్, సంపత్ పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట : ఎమ్మెల్యే ధర్మారెడ్డి

**పరకాల,ప్రభాతవార్త**
సీఎం కేసీఆర్ మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శుక్రవారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాలమున్సిపాలిటీ,పరకాల,నడికూడ మండలాలకు చెందిన కల్యాణలక్ష్మి,షాది ముబారక్ పథకంలో 133 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116 చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్ధికంగా వెనకబడిన తల్లిద ండ్రులకు ఈ పథకం వరం లాంటిదని,వారి కుమార్తెల పెళ్లిళ్లు చేయడంలో ఉపశమం కలిగిస్తోందని అన్నారు.ప్రతి ఇంటికి ఓ పెద్ద కొడకులా మారిన సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలతో ఆదుకుంటున్నారన్నారు.దేశ వ్యాప్తంగాఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో పథకాలను అమలు చేస్తున్నారని,పుట్టిన పాప నుండి కాటికి కాలు చాచే పండు ముసలి వరకు ఏదో ఒక పథకం ద్వారా లబ్దిపొందుతున్నారన్నారు.ప్రజలంతా సీఎం కేసీఆర్‌కి అండగా నిలవాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలను గోస పెట్టే పార్టీ అయితే బిజెపి ప్రజలను మోసం చేసే పార్టీ అని దుయ్యబట్టారు.ఆ పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత,కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్,దామెర మొగిలి,మార్క ఉమాదేవి,బండి రాణి,చందుపట్ల సుజాత,ఆయా మండలాల ప్రజాప్రతినిధులు,అధికారులు,సొసైటీ మార్కెట్ చైర్మన్లు,కమిటీ సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనగామ వార్త



# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

**- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

*పాలకుర్తి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :*



ప్రతీ ఒక్కరు రక్తదానం చేసి ఎంతోమంది ప్రాణానికి దాతలుగా నిలవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని బషారత్ గార్డెన్‌లో భగత్‌సింగ్ జయంతి సందర్భంగా మహాత్మాహెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఎంజీఎం దవాఖాన బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా మంత్రి దయాకర్‌రావు హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి మంత్రి దయాకర్‌రావు, ఏసీపీ రఘుచందర్, వందేమాతరం వ్యవస్థాపకులు రవీందర్, మహాత్మాహెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్‌తో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో చెడు పెరిగి మంచి తగ్గడం వల్ల రక్తం కొరత అధికంగా ఉందన్నారు. ఎన్నిసార్లు రక్తాన్ని ఇచ్చినా మళ్లీ శరీరంలో రక్తం పునరుత్పత్తి అవుతుందన్నారు. రక్తాన్ని ఇవ్వడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని, అపోహల నుంచి ప్రజలు చైతన్యవంతులు కావాలని, రక్తాన్ని ఇచ్చి ప్రాణాన్ని నిలుపుటలో భాగస్వామ్యం కావాలని యువతకు పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ జయంతి రోజు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మహాత్మా హెల్పింగ్ హ్యాండ్ వారి బృందాన్ని అభినందించారు. అలాగే యువత చెడు వ్యసనాలకు అలవాటుపడి అధికంగా ప్రమాదాల బారినపడుతున్నారన్నారు. ఇలాంటి సేవాసంస్థలు యువతను సన్మార్గంలో నడిపించడానికి కృషి చేయాలన్నారు. స్వచ్ఛంద సేవ ప్రతినిధులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, రక్తదాతలు హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## అక్రమ పట్టాను రద్దుచేయాలంటూ తహసీల్దార్‌కు వినతి

*రఘునాథపల్లి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :*

అక్రమ పట్టాను రద్దుచేయాలని కోరుతూ మండలంలోని ఇబ్రహీంపురం గ్రామానికి చెందిన గాజులపాటి అంజయ్య తహసీల్దార్ కార్యాలయంలో శనివారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా అంజయ్య మాట్లాడుతూ గ్రామంలోని సర్వేనంబర్ 388లో 3.22 వ్యవసాయ భూమి ఉందని, ఇందులో 2.07ఎకరాల భూమి పట్టా కాగా, మిగతా 1.15ఎకరాలు పట్టా కాలేదని, ఇదే అదనుగా భావించిన గ్రామానికిచెందిన సర్పంచ్ దొరగొల్ల అయిలమ్మ కుమారుడు దొరగొల్ల యాదగిరి తనకు తెలియకుండా రెవెన్యూ అధికారుల అండదండలతో భూమిని అక్రమంగా పట్టా చేయించుకుని తరువాత కొన్ని రోజులకు తిరిగి అట్టి భూమిని యాదగిరి తన కుమారుడైన మల్లేశ్ పేరున పట్టా చేయించాడని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు గ్రామానికి వచ్చి నిజానిజాలు తెలుసుకుని తనకు న్యాయం చేసి తనభూమిపై తనకు హక్కులు కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## ప్రజలకు రక్షణ కల్పించడమే మా బాధ్యత

**- సీఐ సట్ల రాజు**

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :*



ప్రజలకు రక్షణ కల్పించడమే మా బాధ్యత అని సీఐ సట్ల రాజు అన్నారు. గతంలో స్టేషన్‌ఘన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో సీఐగా బాధ్యతలు నిర్వహించిన అల్లె రాఘవేందర్ సీఎస్బీకి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో సీఐగా సట్లరాజు బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా శనివారం సీఐ మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాల మేరకు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడమే తమ బాధ్యతన్నారు. అందరి సహకారంతో గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తెలెత్తకుండా చూస్తానన్నారు. ఫ్రెండ్లీపోలీసుల్లో భాగంగా బాధితులు ఎవరైనా తమ సమసనయల పరిష్కారానికి నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణం

*చిల్పూర్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలం వెంకన్న సన్నిధిలో వేదమంత్రోచ్ఛరణలతో అంగరంగవైభవంగా శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణంను అర్చకులు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి అధికసంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండువగా తిలకించారు. కళ్యాణం అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అన్నదాతలు సింగారం,ఐనవోలు గ్రామవస్తవ్యులు చిలుపూరి కవిత రవీందర్‌రెడ్డి, హైదరాబాద్ వాస్తవ్యులు తిరుమలగిరి(వెంకటలక్ష్మి కాంత్‌కుమార్, నందూరి రపపోజి సాంబశివరావు పుణ్యవతి అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కిరణ్మయి దంపతులు, వైద్యాధికారి డి.రవీందర్, కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, విశాల్, రాజశేఖర్, వీరన్న పాల్గొన్నారు.



## నాపై తప్పుడు ఆరోపణలు సరికాదు

**- నర్మెట పాక్స్‌చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి**

*తరిగొప్పుల, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :*



ఉమ్మడి నర్మెట, తరిగొప్పుల మండలాల పీఏసీఎస్ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏసీఎస్ డైరెక్టర్లు శుక్రవారం తనపై డీసీఓకు అవిశ్వాస తీర్మానం ఇవ్వడం ఎంతవరకు సమంజసమని, చేసిన ఆరోపణలు అవాస్తవం అన్నారు. స్థానికుడినైనా నేను రైతులకు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటూ సేవచేయాలనే ధృక్పథంతోనే చైర్మన్ పదవికి రావడం జరిగింది తప్ప అవినీతికి పాల్పడేంత అవసరం తనకు లేదన్నారు. నాపై కావాలనే కుట్రపూరితంతో పదవీ వ్యామోహంతోనే డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం పెట్టారని, ఇందులో ఎలాంటి అవినీతి జరగలేదని తప్పుడు ప్రచారం చేస్తూ దిగజారుడు పనులు చేయడం సరికాదన్నారు. తప్పుడు ఆరోపణలు ప్రజల ముందుకు వచ్చి నిరూపించి రుజువు చేస్తే తన పదవికి తప్పకుండా రాజీనామా చేస్తానని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ముగిసిన మండలస్థాయి స్కూల్‌గేమ్స్

*జఫర్‌గడ్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :*



జడ్పీ ఉన్నత పాఠశాల కూనూరులో గత రెండురోజులుగా నిర్వహిసునతన్న 67వ ఎస్జీఎఫ్ స్కూల్ గేమ్స్ ముగిశాయని హెచ్‌ఎం పర్వేజ్ శనివారం తెలిపారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠవాలలో అండర్ 14, అండర్ 17 బాలబాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో విభాగాల్లో పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా గ్రామసర్పంచ్ ఇల్లందుల కుమార్, ఎంపీటీసీ సంధ్యా శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ ఎల్లాచారి పాల్గొన్నారు. ఈసందర్భంగా విజేతలకు మెమెంటోలు అందచేశారు. అనంతరం క్రీడలను పూర్తివిజయవంతం చేసిన పీఈటీలను శాలువాలతో సత్కరించారు. దాతలు నరహరి, రాజిరెడ్డి, తిడుగు హెచ్‌ఎం సదానందం, తిమ్మంపేట హెచ్‌ఎం ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాలేదని మండలకేంద్రంలో ధర్నా

*బచ్చన్నపేట, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :*



ప్రభుత్వం ప్రకటించినా ఇప్పటివరకు తమకు రుణమాఫీ కావడం లేదని బచ్చన్నపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి శనివారం మండలకేంద్రంలోని బ్యాంక్ ముందు స్థానిక చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ ఎంపీటీసీలు నల్లగోని పుష్పబాలకిషన్‌గౌడ్ అల్వాల రాధా ఎల్లయ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం రైతులకు రూ.లక్షవరకు రుణమాఫీ అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. బ్యాంకు అధికారులు సరైన సమాధానం చెప్పడం లేదని, ఉన్నతాధికారులు స్పందించి అర్హులైన రైతులందరికి రుణమాఫీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. పందిపెల్లి ఎల్లారెడ్డి, పెద్దటి యాదగిరి, కుమ్మరిసత్తయ్య, మల్యాల అఖిల్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడలు అవసరం

**- ఏసీపీ శ్రీనివాసరావు**

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :*



క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో క్రీడలు ఆడాలని ఏసీపీ సుందరగిరి శ్రీనివాసరావు తెలిపారు. డివిజన్ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 67వ ఎస్‌జీఎఫ్ఐ మండలస్థాయి క్రీడలు 14సంవత్సరాల బాలబాలికలు, 17సంవత్సరాల బాలబాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాకారుల ఎంపికలలో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి ఏసీపీ ముఖ్య అతిథిగా హాజరై ఎంపికైన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు క్రీడాకారులలో సోదరభావాన్ని శరీర ధారుడ్యాన్ని పెంచుతాయని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమన్నారు. పట్టుదలతో ఆడి క్రీడాకారులు జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించాలన్నారు. ఎంపీటీసీ గన్ను నర్సింహులు, హెచ్‌ఎం షారోన్, పీఈటీ గిరెడ్డి ప్రమోద్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, సాయికుమార్, రాము, రమేష్, కొమురమ్మ, రాజు,సుధాకర్, రవికుమార్, పీడీ శ్రీనివాస్, చందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ ఈ-కేవైసీ నిరంతర ప్రక్రియ

**-సీఎస్సీ జనగామ జిల్లా మేనేజర్ సిరిసిల్ల అరుణ్‌కుమార్**

*జనగామ టౌన్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :* ఆరోగ్యశ్రీ ఈ-కేవైసీ చేసుకోవడం నిరంతర ప్రక్రియ అని, రేషన్‌కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి ఐదులక్షల రూపాయల విలువ గల ఆరోగ్య సేవలను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్డులను అందిస్తుందని కామన్ సర్వీస్‌సెంటర్ జనగామ జిల్లా మేనేజర్ సిరిసిల్ల అరుణ్‌కుమార్ తెలిపారు. ఈమేరకు జనగామలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ డిజిటలన కార్డులు ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా తీసుకోవాలని, ఈ కార్డులు కావాల్సిన వారు మీ దగ్గరలోని కామన్ సర్వీస్‌సెంటర్‌కు వెళ్లి మీ రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఫోన్‌నంబర్ వివరాలను అందించి ప్రతీ ఒక్కరు తమ ఫోటోను దిగి అక్నాలెడ్జ్‌మెంట్ నంబర్ పొందగలరని తెలిపారు. ఈవిధంగా దిగిన వారికి త్వరలోనే ప్రభుత్వం కార్డులను అందించడం జరుగుతుందన్నారు. అలాగే గతంలో ఆయుష్మాన్ భారత్ ద్వారా ఫోటోలు దిగినవారు ప్రస్తుతం దిగవలసిన పనిలేదని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ సేవలను ఒకే వ్యవస్థ కిందకు తీసుకవచ్చిన తరుణంలో తెలంగాణ ప్రభుత్వం పేరున ఆరోగ్యశ్రీ కార్డులను అందించ డం జరుగుతుందన్నారు. ఆలస్యం చేయకుండా మీ దగ్గరలోని కామన్ సర్వీస్‌సెంటర్‌లో ఈసేవలను పొందాలని జిల్లా ప్రజలకు సూచించారు. ఈ ప్రక్రియకు చివరి తేదీ అంటూ ఏమీ లేదని ప్రత్యేకంగా ఆయన తెలిపారు.



## పాలకుర్తి వార్త

## సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కడియంకు రుణపడి ఉంటాం

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :*



మండలంలోని చాగల్లు గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణానికి రూ.90లక్షలు నిధులు మంజూరు చేయించినందుకు శనివారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి చిత్రపటానికి కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పోగుల సారంగపాణి, ఎంపీటీసీ కనకం స్వరూప గణేష్, ఉపసర్పంచ్ పొన్న రజిత రాజేష్, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాలాభిషేకం చేశారు. అనంతరం రోడ్డు నిర్మాణం పనులను సారంగపాణి ప్రారంభించి మాట్లాడారు. కమ్మర్‌పేట నుంచి మంచినీళ్ల బావివరకు కూడా నుంచి రూ.55లక్షలు, నేషనల్ హైవే నుంచి మంచినీళ్ల బావి వరకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా రూ.35లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్సీ కడియంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంపూర్తి చేయడం వలన కమ్మర్‌పేట వాసులకు అలాగే వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు బాస్కుల సామేల్, చాతరబోయిన సత్యనారాయణ, జిల్లానాయకులు లక్ష్మీనారాయణ, నర్సయ్య, ఐలయ్య రవి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీచేసిన రాకేష్‌రెడ్డి

*చిల్పూర్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :* మండలంలోని మల్కాపూర్‌లో జడ్పీ ఉన్నతపాఠశాలలో మండలస్థాయి క్రీడోత్సవాలు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం జరిగిన క్రీడాకారులకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి యువసేన జనగామ జిల్లా అధ్యక్షులు పల్లా రాకేష్‌రెడ్డి 190మందికి టీషర్ట్స్‌తోపాటు రెండురోజులు భోజన వసతి ఏర్పాటు చేశారు. అనంతరం వాలీబాల్‌లో ప్రథమ బహుమతి చిన్నపెండ్యాలకు, ద్వితీయ బహుమతి పల్లగుట్ట పాఠశాలకు అందచేశారు. కాగా, బహుమతులను బీఆర్‌ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పొలాపెల్లి రంజిత్‌రెడ్డి డొనేషన్ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంగరి రవి, బీఆర్‌ఎస్ నాయకులు అలుగు అశోక్, ద్రాక్షపల్లి వారప్రసాద్, హెచ్‌ఎం కర్ణాకర్‌రెడ్డి, పీటీ టీచర్ చుక్కమ్మ, వేములరవి, వెన్నం రంజిత్‌రెడ్డి, గోనెల హరీష్, చొప్పరి రాజు, మీసేవ సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## బీఎంపీ నియోజకవర్గ కార్యాలయం ప్రారంభం

*పాలకుర్తి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :*



బహుజన ముక్తిపార్టీ (బీఎంపీ) నియోజకవర్గ కార్యాలయాన్ని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు ప్రవేంద్ర ప్రతాప్‌సింగ్ శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టీ బీసీలందరుఏకమై బీఎంపీ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమంలో పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు దాస్ రాంనాయక్, రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, భారత్ ముక్తి మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు వల్గి ప్రభాకర్, బీఎంపీ రాష్ట్ర కార్యదర్శి దేవరాయ సాయిలు, నాయకులు డా.దాసరి అజయ్‌కుమారన, వెంకట్‌యాదవ్, అనీస్‌ఖ్వాజ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.నరేందర్ పవార్, నజీర్, ఘట్యానాయక్, నరేందర్, సోమనాయక్, బాలునాయక్, సాంబయ్య, జాదవ్, సోము, రాములు, అశోక్, రజిత, భాస్కర్, సోమలక్ష్మి, మల్లు, స్మితపవార్, స్వరూప, అనిల్, హరినాయక్, యాకూబ్, రవినాయక్ పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజన కార్మికుల బిల్లులు చెల్లించాలి

*కేసముద్రం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



నెలల తరబడిగా పెండింగ్‌లో ఉంచుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ డిమాండ్ చేసారు. ఈమేరకు శనివారం మండలంలోని పలు పాఠశాలలను ఆయన సందర్శించి మధ్యాహ్నభోజన కారి ్మకులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో డ్రాపౌట్స్ సంఖ్యను తగ్గించే లక్ష్యంతో అమలు చేస్తున్న మధ్యాహ్నభోజన పథకాన్ని విజయవంతం చేసేందుకు కార్మికులు బయట అప్పులు తెచ్చి ఆ కార్యక్రమం నిలిచిపోకుండా చూస్తున్నారని, బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం జాప్యం చేయడం తగదని అన్నారు. మధ్యాహ్నభోజన కార్మికులకు నెలకు రూ.3వేల వేతనం చెల్లిస్తామని హామీలిచ్చి జిఓలో జారీ చేసి కూడా సంవత్సరం కావస్తున్న దానిని ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మధ్యాహ్నభోజన కార్మికుల సమస ్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. గ్యాస్, గ్రుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శోభ, శ్రీలత, సుగుణ, నీల, భాగ్యలక్ష్మి, శోభ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :*



బీజేపీ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పార్టీ మండల అధ్యక్షులు సద్దిసోమిరెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని లిమ్రా గార్డెన్‌లో బీజేపీ మండలస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ తరుపున ముఖ్య అతిథిగా బీజేపీ నాయకులు ముత్యాలు హాజరై బచ్చన్నపేట మండలంలోని బూతు స్వశక్తికరణ్‌లో భాగంగా శక్తికేంద్ర ఇన్‌చార్జిలు, బూత్ అధ్యక్షుల జాబితాలను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ విధి విధానాల గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పెండెం నగేష్, నరేందర్‌రెడ్డి, పోతుల వెంకటేశ్, శక్తికేంద్ర ఇన్‌చార్జిలు పరంధామ, నారాయణ, బూత్ అధ్యక్షులు జలంధర్, భాస్కర్, రమేష్, పాండు, కేశయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :*



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కొన్నె సర్పంచ్ వేముల వెంకట్ అన్నారు. శనివారం కొన్నె పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు అందించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బచ్చన్నపేటలో నిర్వహించే క్రీడా పోటీలకు కొన్నె పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. వారికి స్పోర్ట్స్ డ్రెస్‌లను పంపిణీ చేశారు. అనంతరం పోటీలలో కొన్నె విద్యార్థులు విజేతలుగా నిలిచి పాఠశాల పేరును నిలబెట్టాలని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం శోభారాణి, పీఈటీ శేఖర్, ఉపాధ్యాయులు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## చేనేత సమస్యల పరిష్కారానికి కృషి

**- హ్యాండ్లూమ్ ఏడీ చౌడేశ్వరి**

*బచ్చన్నపేట, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :* చేనేత సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని జనగామ హ్యాండ్లూమ్ ఏడీ చౌడేశ్వరి అన్నారు. శనివారం బచ్చన్నపేట మండలకేంద్రంలోని పద్మశాలి భవన్‌లో శ్రీ సిద్దేవ్వర సిల్క్ సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గుంట మొగ్గాలు బదులుగా స్టాండ్ మగ్గాలు కొత్త జియో ట్యాగ్ నంబర్లు సర్వే చేసి ఇస్తామని అన్నారు. చేనేత మిత్ర డబ్బులు అందరికి వచ్చే విధంగా చేస్తానని అన్నారు. పొదుపు పథకం స్కీంలో అందరు చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రపు బాలరాజు, మంగళంపల్లి కృష్ణమూర్తి, మచ్చ నరేందర్, వల్లాల శ్రీను, గణపురం నరేష్, కొండసిద్దయ్య, పాశికంటి జనార్దన్ పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అభివృద్ధిని కొనసాగించడానికి..ఆశీర్వదించండి

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

*మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

అభివృద్ధిని కొనసాగించడానికి వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించి పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మండలంలోని ఇస్సిపేట గ్రామంలో 2కోట్ల 9లక్షలతో అంతర్గత రోడ్డు, ఇస్సిపేట గ్రామం నుంచి వాగొడ్డుపల్లి వరకు బిటి రొడ్డు నిర్మాణం, కమ్యూనిటీ భవనాల నిర్మాణం పనులకు శంకుస్థాపన, పాత ఇస్సిపేట గ్రామంలో రూ.10లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం, రూ.5లక్షలతో పెద్దమ్మతల్లి దేవాలయ ప్రహరి నిర్మాణం, చింతలపల్లి గ్రామంలో రూ.10లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణాకి వేములపల్లి, గుడిపహడ్, ఎల్లారెడ్డిపల్లి గ్రామాలలో రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించి రూ.10లక్షలతో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మండలకేంద్రంలో రూ.25లక్షలతో నిర్మించిన



రైతు వేదికను ప్రారంభించి, రూ.20లక్షలతో గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి, రూ.9.90లక్షలతో యాదవ సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన రంగాపురం గ్రామంలో మన ఊరు మనబడి మౌళిక వసతులు, సీసీరోడ్లు, పెరిక కమ్యూనిటీ హాల్, చలివాగుపై 6కోట్ల 50లక్షలతో బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ..పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని, నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి, గ్రామాలలో మౌళిక సదుపాయాలు అందుబాటులో తీసుకురావడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోమారు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని కోరారు.దేశంలో ఏరాష్ట్రంలో కూడా రైతులకు ఒక వేదికలు లేదని సిఎం కేసిఆర్ రైతులను సంఘటితం చేస్తూ రైతు వేదికలను నిర్మించారని తెలిపారు. 5వేల ఎకరాలు ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి, ఒక వ్యవసాయా అధికారిని నిర్మించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, వరంగల్ జడ్పీ ఛైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొడారి రమేష్ యాదవ్, ఎంపిపి యార సుజాత-సంజీవరెడ్డి, జడ్పీటీసీ జోరుక సదయ్య, పిఏసిఎస్ ఛైర్మన్ సంపెల్లి నర్సింగరావు, వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిన్నింటి వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షుడు బలుగూరు తిరుపతి రావు, వైస్ ఎంపిపి పోలినేని రాజేశ్వరరావు, సర్పంచ్‌లు మోటె ధర్మరావు, బెల్లంకొండ మాధవి-శ్యాంసుందర్ రెడ్డి, పాశం స్వరూప-పర్వతాలు, పెంతల రాజేందర్ రెడ్డి, బొచ్చు సరళ-శ్రీనివాస్, లాడె సమ్మక్క-మైపాల్, కొడారి సునీత-రమేష్, ఎంపిటీసీ ఎర్రబెల్లి వనిత-పూర్ణచంద్రా రావు, దండ వెంకటేశ్వర రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా ఎస్జీఎఫ్ఐ పోటీల్లో ఎంజీఎం విద్యార్థుల ఎంపిక

*గణపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అంతర్ జిల్లా స్థాయి రకీడల్లో మండలంలోని చెల్పూర్ ఖమ్మంలోని ఎంజీఎం స్కూల్ విద్యార్థులు ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఎంపికయ్యారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు అంతర్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించగ విద్యార్థిని అండర్-14కబడ్డీ విభాగంలో డి.రాహూల్ అండర్-17కబడ్డీ విబాగంలో ఇ.దేవేందర్, ఎస్‌కె మహబూబ్ హూస్సేన్ అండర్-17ఖోఖో విభాగంలో బి.వర్షిత, ఇ.కార్తీక్ ఉమ్మడి వరంగల్ జిల్లా తరపున ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాల కనస్పాండెంట్ సతీష్ పుష్పగుచ్ఛం అందజేశారు. పాఠశాల వ్యాయమా ఉపాధ్యాయుడు ఈరల్ల మోహన్‌ను నిరంతరం విద్యార్థుల్లో దాగిన క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి విద్యార్థుల్లో చైతన్యం నింపి క్రీడా స్పూర్తిని పెంపొందింపజేసి, రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేలా కృషి చేసినందుకు అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. పాఠశాల డైరెక్టర్‌లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ పెండ్యాల మధూకర్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్‌ల సమ్మెకు మద్ధతు

*మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



ఆశా వర్కర్‌ల సమ్మెకు రెండవ ఏఎన్ఎం ల యూనియన్ తరపున సంపూర్ణ మద్ధతు తెలుపుతున్నట్లు మొగుళ్లపల్లి సెకండ్ ఏఎన్ఎంల మండల అధ్యక్షురాలు ఆర్.సునీత తెలిపారు. శనివారం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్‌లు చేస్తున్న నిరవధిక శిభిరానికి చేరుకొని మద్ధతు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం ఆశా వర్కర్‌ల న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలని, వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ముందు వరుసల్లో ఉంటూ సేవలు అందిస్తున్నారని, తక్షణమే ప్రభుత్వం ఆశా వర్కర్‌లతో చర్చలు జరుపాలన్నారు. ఆశా వర్కర్‌ల మండల అధ్యక్షురాలు కె.విజయ, జి.సుమలత, స్వప్న, స్వరూప తదితరులు ఉన్నారు.

## లక్ష్మీనగర్‌లో చైన్‌స్నాచింగ్.!

**- అరెస్ట్ చేసి రిమాండ్ చేసిన పోలీసులు**

*భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:*

భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని లక్ష్మీనగర్‌లో శుక్రవారం రాత్రి ఓ యువకుడు చైన్‌స్నాచింగ్‌కు పాల్పడ్డాడు. భూపాలపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని లక్ష్మీనగర్‌కాలనీలో నివాసం ఉంటున్న నరిగ అరుణ-సమ్మయ్య కిరాణం దుకాణానికి.. గుర్తు తెలియని వ్యక్తి వచ్చి సిగరేట్ తీసిఇస్తుండగా మహిళ మెడలో ఉన్న పుస్తెలతాడును లాక్కొని పరారయ్యాడు. ఈ మేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కాగా, శనివారం బస్టాండ్ సమీపంలో వాహనాల తనిఖీలు చేస్తుండగా ఓ వ్యక్తి పోలీసులను చూసి పారిపోతుండగా అనుమానం వచ్చి అదుపులోకి తీసుకొని విచారించగా.. అతను ఖాశీంపల్లి గ్రామానికి చెందిన ఆవుల యశ్వంత్‌గా, తానే మహిళ మెడలోంచి పుస్తెల తాడును అపహరించినట్లు అంగీకరించాడు. దీంతో అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## సివిల్ కాంట్రాక్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ

*నర్సంపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలో సివిల్ కాంటాక్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి కేటాయించిన స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మించుటకు శనివారం భూమి పూజ చేశారు.ఇట్టి భూమి పూజకు నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ గుంటి రజినీ కిషన్ మరియు నర్సంపేట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, సివిల్ కాంట్రాక్టర్ రాగిడి రవీందర్ రెడ్డి, నర్సంపేట వర్తక సంఘం అధ్యక్షులు, నర్సంపేట సివిల్ కాంట్రాక్టర్ సంఘం గౌరవ అధ్యక్షులైన దాసరి నర్సింహారెడ్డి, ప్రస్తుత అధ్యక్షులు రుద్రారపు పైడయ్య, ప్రదాన కార్యదర్శి రాయరకుల సారంగం, కోశాధికారి హరిదాస్యం వాసు, సివిల్ కాంట్రాక్టు సంఘం ఉపాధ్యక్షులు మండల శ్రీనివాస్, ముఖ్య సలహాదారుడు కేతిడి వీరారెడ్డి, సహాయ కార్యదర్శి బైరి తిరుపతి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంపంగి సాలయ్య, సీనియర్ కాంట్రాక్టర్ మరియు కార్యవర్గ సభ్యులైన సంకినేని వెంకటేశ్వరరావు, సంకినేని హనుమంతరావు, ఒర్సు వెంకన్న, సీనియర్ బిల్డర్ మరియు కాంట్రాక్టర్ అయినా అనంతగిరి రవి తదితరులు పాల్గొన్నారు.సివిల్ కాంట్రాక్టు వెల్ఫేర్ అసోసియేషన్‌కు స్థలం కేటాయించిన సహకారం అందించిన నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి మరియు గుంటి రజినీ కిషన్‌కి నర్సంపేట సివిల్ కాంట్రాక్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## అనారోగ్యానికి నిర్లక్ష్యం చేయవద్దు

*నల్లబెల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

సీజనల్ వ్యాధుల్లో భాగంగా అనారోగ్యానికి గురైన వ్యక్తులు నిర్లక్ష్యం వహించవద్దని నల్లబెల్లి ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వైద్యుడు పిబి ఆచార్య పేర్కొన్నారు.మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో వైద్య శిభిరాన్ని నిర్వహించారు.గ్రామస్తులకు జ్వరాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా వైద్యాధికారి ఆచార్య మాట్లాడుతూ అనారోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే పోను పోను ఆ వ్యాధి ప్రాణాంతకం కావచ్చని వ్యాధి బారిన పడిన వ్యక్తులు ఆదిలోనే వైధ్యాధికారులను సంప్రదించి తగు వైద్యం చేయించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యురాలు శృతి, హెల్త్ అసిస్టెంట్ సాంబమూర్తి, ఏఎన్ఎంలు జెస్సికా అన్నమ్మ, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకమే

**-వైద్యాధికారి సరోజ**

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



క్షయ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకరంగా మారుతుందని వైద్యాధికారి సరోజ తెలిపారు.అయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ రెండు వారాలకంటే ఎక్కువ రోజులు దగ్గు ఉంటే వెంటనే క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.వ్యాధిగ్రస్తులు కూడా క్రమం తప్పకుండా మందులు మింగుతూ మంచి ఆహారపు అలవాట్లతో వ్యాధిని నివారించవచ్చని అన్నారు.వ్యాధిగ్రస్తులు ఇతరులకు వ్యాధి సోకకుండా మాస్క్ ధరించాలన్నారు.వ్యాధిగ్రస్తులకు దగ్గరగా ఉండే వారు కూడా ముందస్తుగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపించుకోవలని సూచించారు.షుగర్ వ్యాధిగ్రస్తులు,కరోనా వచ్చి తగ్గిన వారు కూడా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శివాజీ, హేమలత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## జంట గ్రామాల గీతా అధ్యక్షునిగా సూర్య నారాయణ

*నల్లబెల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

మండలంలోని రాంపూర్ మేడపల్లి జంట గ్రామాల గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా చింతనూరి సూర్య నారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు పేర్కొన్నారు.శనివారం పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షునిగా సూర్యనారాయణ, ఉపాధ్యక్షులుగా అంబాల రాజు, కార్యదర్శిగా గాదగోని సదానందం, కోశాధికారిగా పెరుమాండ్ల రాములను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో పాటు కార్యవర్గ సభ్యులుగా సట్ల ఎల్లగౌడ్, పెనుమాండ్ల బాబు, తాళ్లపల్లి సుదర్శన్ గౌడ్, పూజారి రవి, సలహా కమిటీ సభ్యులుగా కట్టెకోళ్ల సోమన్న గౌడ్, వెంకన్న గౌడ్, పెరుమాండ్ల బసవయ్య, అక్కపల్లి రమేష్, బొడిగ రాములు ఎన్నుకోవడం జరిగిందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు దోహదపడాలి



*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్30, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో పదోన్నతులు, ఉపాధ్యాయుల నియామకం చేపట్టి పాఠశాలల పరిరక్షణకు దోహదపడాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సైదుల్‌పాషా అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ప్రమోషన్లు, బదిలీలు చేపట్టే క్రమంలో పారదర్శకత పాటించాలన్నారు. ప్రమోషన్లు, బదిలీలు చేపట్టే క్రమంలో మ్యూచువల్‌లో వచ్చిన ఉపాధ్యాయులు, స్పెషల్ డిఎస్సి ద్వారా నియామకమైన ఆన్ ట్రైన్డ్ ఉపాధ్యాయులను గుర్తించి జాబితా రూపొందించాలన్నారు. టెట్ అర్హత లేకుండానే ఉపాధ్యాయ పదోన్నతులుచేపట్టాలన్నారు. పండితులు, పిఈటీలకు పదోన్నతుల ప్రక్రియ వేగవంతంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాలాష్టి రమేష్, జిల్లా బాధ్యులు సోమారపు ఐలయ్య, కొలుపుల శ్రీనివాస్, మండల బాధ్యులు రావకొండ ఉపేందర్, విద్యాసాగర్, మంజుభార్గవి, అనిత, సుధాకర్, యాకయ్య, వీరభద్రం, ఉప్పలయ్య, శ్రీనివాస్, సర్దార్, లచ్చిరాం, పద్మ, జయసుధ, విజయలక్ష్మి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం

### చప్పుళ్లతో టిడిపి నేతల వినూత్న నిరసన



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్30, ప్రభాతవార్త*

గత కొద్దిరోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని మహబూబాబాద్ టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచంద్రయ్య అన్నారు. శనివారం మహబూబాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ సునితమంగిలాల్‌తో కలసి స్థానిక కోర్టు సెంటర్‌లో గిన్నెల చప్పుళ్లతో వినూత్నంగా నిరసన చెపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర టిడిపి పార్టీ అధ్యక్షుడు ఆదేశాల మేరకు జిల్లాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఆంధ్రప్రదేశ్ సైకో ముఖ్యమంత్రి జగన్‌కు ఈ చప్పుళ్లతో నైనా కనువిప్పు కలుగాలని ఎద్దేవా చేశారు. రాజకీయంగా ఎదుర్కొలేక అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇలాంటి అక్రమ కేసులతో చంద్రబాబు నాయుడిని జైల్లో పెట్టించిన దుర్మార్గుడు జగన్ అన్నారు. దేశ రాజకీయాల్లో మంచి పేరుతెచ్చుకున్న చంద్రబాబుపై ఇంత వరకు ఒక్క మచ్చ కూడా లేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైద్రాబాద్‌కు ఐటికారిడార్‌ను తీసుకొచ్చిన ఘనత చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. హైద్రాబాద్‌ను ఒక మహానగరంగా తీర్చిదిద్దిన మహా నాయకుడని కొనియాడారు. ఇప్పుడు స్వచ్ఛందంగా ఐటి ఉద్యోగస్తులు చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా రోడ్డుపైకి వస్తే జగన్ తన అధికారంతో వారిని కూడా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా భేషరతుగా చంద్రబాబు నాయుడిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలే జగన్‌కు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రామచంద్రమ్మ, వంకాయలపాటి రామారావు, లక్ష్మినారాయణ, ఉపేందర్, హరికిషన్, బాలునాయక్, నవీన్, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ బిల్లులను చెల్లించాలి

*మహబూబాబాద్‌టౌన్, సెప్టెంబర్30, ప్రభాతవార్త*

పెండింగ్‌లో ఉన్న మిషన్ భగీరథ బిల్లులను వెంటనే చెల్లించాలని మిషన్ భగీరథ కాంట్రాక్టర్ల సంఘం జిల్లా కన్వీనర్ చిట్యోజు రవీంద్రాచారి ప్రభుత్వాన్నికోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. గత 2017నుండి మహబూబాబాద్ జిల్లాలో మిషన్ భగీరథ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తిచేశామన్నారు. 2020నుండి బిల్లులు రాక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నామని ప్రభుత్వం వెంటనే స్పందించి బిల్లులను అందజేసి ఆదుకోవాలన్నారు. ఆయన వెంట సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## శ్రీనివాస్‌కు డాక్టరేట్



*మరిపెడ, సెప్టెంబర్30, ప్రభాతవార్త*

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ లెక్చరర్‌గా పనిచేస్తున్న కె.శ్రీనివాస్‌కు స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణా విధానంలో ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జ్ డిజిటల్ యూనివర్సిటీ (యు.ఎస్) నుండి గౌరవ డాక్టరేట్ పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రేమలత తెలిపారు. శనివారం శ్రీనివాస్‌ను కళాశాలలో సన్మానించారు. మన పరిధిలోని పనిని నిజాయితీగా నిరంతరం చేసుకుంటూ పోతే ఇలాంటి అవార్డులు వరిస్తాయన్నారు. ఈ అవార్డును ప్రొత్సాహకంగా తీసుకొని మరింత బాధ్యతగా పనిచేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్‌లు డాక్టర్ ఎ.కవిత, రామారావు, వెంకన్న, లక్ష్మణ్, నాగలక్ష్మి, వీరన్న, కేదారి, వెంకట్‌రెడ్డి, సిబ్బంది యాకుబ్, రమ, కొమురయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



*మహబూబాబాద్, సెప్టెంబర్30, ప్రభాతవార్త*

మున్సిపల్ కార్మికులు పనితోపాటు తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఇండియన్ స్వచ్ఛత లీగ్ కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ కార్మికులకు నిర్వహించిన హెల్త్‌క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఉరుకుల పరుగుల జీవన విధానంలో ఆరోగ్యంపై శ్రద్ధ చూపట్లేదని తద్వారా దీర్ఘకాలిక వ్యాదుల బారిన పడుతున్నారన్నారు. పనితోపాటుగా ఆరోగ్యానికి కూడా సమయాన్ని కేటాయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, వైస్‌చైర్మన్ ఎం.డి ఫరీద్, మెప్మా డిఎంసి విజయ, డాక్టర్ మౌనిక, హెచ్ఈవో రామకృష్ణ, శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, రాజేష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహాల్లో వర్కర్ల నియామకం



*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్30, ప్రభాతవార్త*

మహబూబాబాద్‌జిల్లాలోని కస్తూర్బా పాఠశాల, బాలికల వసతిగృహాల్లో ఖాళీగా ఉన్న హెడ్‌కుక్స్, అసిస్టెంట్ కుక్స్, స్వీపర్, స్కావెంజర్, ఏఎన్ఎం పోస్టులను జిల్లా విద్యాశాఖ అధికారి భర్తీచేసి వారికి నియామక పత్రాలను అందజేశారు. వెంటనే వారు విదుల్లో చేరాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్‌రావు, విజయకుమారి, బుచ్చయ్య, బి.శ్రీనివాస్, హసినా తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఎమ్మెల్యే రెడ్యాతోనే అభివృద్ధి సాధ్యం



*కురవి, సెప్టెంబర్30, ప్రభాతవార్త*

డోర్నకల్ నియోజకవర్గంలో అభివృద్ధిపదంలో దూసుకపోవాలంటే అది కేవలం ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే సాధ్యమని ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్ అన్నారు. శనివారం భద్రుతండాలో ఎమ్మెల్యే ఎస్‌డిఎఫ్ నిధుల నుండి మంజూరైన రూ.5లక్షలతో సిసిరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. డోర్నకల్‌లో అనేక తండాలను గ్రామపంచాయ తీలుగా చేసి నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో నడిపించాడన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేసే కుట్రలు డోర్నకల్‌లో చెల్లవన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే రెడ్యాను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, సర్పంచ్ అమిరిబాయి, గ్రామపార్టీ అధ్యక్షుడు మాలోతు రమేష్, నాయకులు జాటోతు రంగన్న, వీరన్న, రాజు, సేటు, నరేష్, బాలు, సుమన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



*కురవి, సెప్టెంబర్30, ప్రభాతవార్త*

గతంలో మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామిని నెరవేర్చిన వారి సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ పొతుగంటి మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వస్తే ఏ ఒక్క కార్మికుడు రోడ్డెక్కి సమ్మె చేయాల్సిన అవసరం ఉండదని కార్మికులందరికి సరైన వేతనాలు అందించి ఉద్యోగ భద్రత కల్పిస్తానని ఇప్పుడు సమ్మెలో పాల్గొన్న కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలతో పాటు పెంచిన వేతనాన్ని కూడా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సువర్ణ, గోపమ్మ, లక్ష్మి, రాధిక, మంగ, రమణ, కళ్యాని, తారమ్మ, హైమావతిలు పాల్గొనగా సంఘీభావం తెలిపిన వారిలో అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, నాయకురాళ్లు పుష్ప, సరోజ, మరిపెడ సిఐటియు నాయకులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మిరప సాగుపై రైతులకు అవగాహన



*కురవి, సెప్టెంబర్30, ప్రభాతవార్త*

గుండ్రాతిమడుగు క్లస్టర్ పరిధిలో కృషి విజ్ఞానకేంద్రం మల్యాల వారి ఆధ్వర్యంలో మిరపసాగుకు మేలైన యాజమాన్య పద్ధతులపై ఉద్యానవన శాస్త్రవేత్త రాంబాబు రైతులకు అవగాహన కల్పించారు. పంటలో ఎరువుల యాజమాన్యం, తెగుళ్ల, చీడపీడల యాజమాన్యం, ప్రస్తుత పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు.ప్రధానంగా మిరపలో ప్రస్తుత సమయంలో జెమిని వైరస్ ఉధృతి ఎక్కువగా ఉండడం వలన దాని నివారణకు తీసుకోవాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులను క్షేత్రస్థాయిలో సందర్శించి వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్, రైతులు సోమ్లు,సంగ్య,మహేందర్ పాల్గొన్నారు.

# తపాలశాఖచే మేరి మాటి,మేరా దేశ్ కార్యక్రమం

నెల్లికుదురు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త




మండలంలోని నైనాల గ్రామంలో కేంద్రప్రభుత్వం అమరవీరుల త్యాగాలకు గుర్తుగా తపాలశాఖ ఆధ్వర్యంలో మేరి మాటి,మేరా దేశ్ అనే ప్రత్యేక కార్యక్రమంను శనివారం నిర్వహించారు.మేరి మాటి,మేరా దేశ్ ప్రత్యేక కార్యక్రమంలో బాగంగా అమరవీరులైన స్వాతంత్ర్య సమరయోదులు కీర్తి శేషులు చిర్ర లింగయ్య,కీర్తి శేషులు దండంపెల్లి వెంకయ్య,కీర్తి శేషులు చిర్ర లింగయ్య,కీర్తి శేషులు చల్ల యాకయ్య,ఆకుల కట్టమల్లుల కుటుంబ సభ్యులతో ఈ కార్యక్రమాన్ని మేళతాలాతో అట్టహాసంగా మట్టికా నమన్ వీరోన్‌కా వందన్,అమృత కలశయాత్రను నైనాల గ్రామంలో చేపట్టారు.ఈ కార్యక్రమంలో నైనాల గ్రామపెద్దలు యాసం రమేష్,చిర్ర శ్రీనివాస్, దండెంపెల్లి వెంకటసాయిలు, పెరుమాండ్ల ఉపేందర్,ఏర్పుల ఉపేందర్,బత్తిని అజయ్ గ్రామప్రజలు కె రవిదాస్,ఎస్‌పిఎం నెల్లికుదురు ఎస్‌డిఓ సైదులు,ఎంఓటి బాలకృష్ణ,ఎంఓ మట్టెడ ప్రశాంత్,డిపిఎం నైనాల,నెల్లికుదురు ఉపతపాల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## తెలంగాణలో బిఎస్‌పి ఒంటరిగానే పోటీ

నెల్లికుదురు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో బిఎస్‌పి పార్టీ అగ్రశ్రేణి నాయకులు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఒంటరిగానే పోటీ చేస్తుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...బహుజనులకు రాజ్యాధికారం దిశలో బిఎస్‌పి పార్టీ సిద్దాంతంతో ముందుకుపోతుందన్నారు.బిఎస్‌పి పార్టీ తెలంగాణలో ఏ పార్టీతో పొత్తు ఉండదన్నారు.బహుజనులు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో ముందుకు సాగుతున్న పార్టీకి మద్దతు తెలుపాలని,రాజ్యాధికారం దిశలో ముందుకుపోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.ఈ కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు ఇసంపెల్లి ఉపేందర్, మహబూబాద్ అసెంబ్లీ ఇంచార్జీ గుగులోతు శేఖర్‌నాయక్, మహబూబాద్ అసెంబ్లీ అధ్యక్షులు తోట నాగరాజు,వాంకుదోత్ బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామ ఓట్లను మా గ్రామంలోనే చేర్చాలి

నెల్లికుదురు, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త



మండలంలోని నైనాల గ్రామప్రజల 370 ఓట్లు,మండలంలోని పార్వతమ్మగూడెం గ్రామంలోకి వెళ్ళాయని మా గ్రామ ఓట్లు,మా గ్రామానికి చెందిన పోలింగ్ కేంద్రానికే వచ్చే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని కోరుతూ శనివారం జిల్లా కలెక్టర్ శశాంకతోపాటు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వినతి పత్రం అందచేసినట్లు నైనాల గ్రామ ప్రజలు యాసం యాకయ్య, నారాబోయిన మల్లయ్య,తోట నర్సయ్యలు తెలిపారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ....మా గ్రామంలో పోలింగ్ కేంద్రం 133ను పార్వతమ్మగూడెంలో ఏర్పాటు చేశారని,ఈ క్రమంలో మా గ్రామానికి చెందిన 370ఓట్లు పార్వతమ్మగూడెం పోలింగ్ కేంద్రాలప్రాతిపాదికన వెళ్ళాయని,నైనాల గ్రామ ప్రజలు పార్వతమ్మగూడెం వెళ్ళి తన ఓటును వేయాలంటే సుమారు 7కిలో మీటర్ల దూరం ఉంటుందన్నారు.ఈ క్రమంలో ప్రస్తుతం నైనాల గ్రామ పోలింగ్ కేంద్రాలు 134,135లలోకి 370 ఓటర్లను మార్చాలని కోరినట్లు వారు తెలిపారు.తక్షణమే అధికారులు స్పందించి మా గ్రామ ఓటర్లను మాగ్రామంలోనే ఓటుహక్కు వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కె యాకన్న,మానస,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ బలోపేతం కావాలి

తొర్రూరు,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త

రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని యువజన కాంగ్రెస్ మరింత బలోపేతం కావాలని పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.శనివారం తొర్రూరు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమాకమైన బసనబోయిన మహేష్‌కు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయ్యప్ప రెడ్డితో కలిసి నియమక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ పార్టీలో యువకుల పాత్ర చాలా కీలకమన్నారు.విద్యార్థులు,యువకుల ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో ఉద్యమ ఆకాం క్షలను నేరవేర్చడంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్,జిల్లా ఉపాధ్యక్షుడు సాయితేజ,నాయకులు సాయిచరణ్,రాజేష్ యాదవ్,ఆదిత్య,మణి,వీరన్న,యాకేందర్,రమేష్,హరికృష్ణ,అజయ్,లింగన్న,శేఖర్,విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

తొర్రూరు,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త




విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఎస్సై జగదీష్ అన్నారు.శనివారం డివిజన్ కేంద్రంలోని సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలల్లో బాలికల భద్రత,సైబర్ నేరాలు అనే అంశంపై ప్రధానోపాధ్యాయులు జయశ్రీ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే వయసులో సోషల్ మీడియా,సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని సూచించారు.వ్యక్తిగత వివరాలు,ఫోటోలు స్టేటస్‌లో పెట్టుకోవద్దని వాటిని సైబర్ నేరగాళ్లు మార్ఫింగ్ చేసి వేదింపులకు గురి చేసే అవకాశం ఉంటుందన్నారు.మార్కులు ప్రతిభకు కొలమానం కాదని నైపుణ్యాలు పెంపొందించుకోవడం అవసరమన్నారు.మానవ అక్రమ రవాణా,పిల్లలపై లైంగిక దాడులను నివారించాలని మహిళలు,బాలికలకు రక్షణ కల్పించడమే పోలీస్‌శాఖ లక్ష్యమని అన్నారు.అపరిచిత వ్యక్తులు ఇబ్బందులకు గరిచేస్తే డయల్ 100 కు ఫోన్ చేసి సహాయం పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు సాయికిరణ్,హైమ భజ్జాలాల్, రామచంద్రు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పెద్దవంగర, సెప్టెంబర్30, ప్రభాతవార్త

మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందని మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. శనివారం మండలంలోని చిట్యాల గ్రామంలోని ఎల్లచెరువు, తూర్పుచెరువులో 1లక్ష 62వేల చేపపిల్లలను ముదిరాజ్ కులస్థులతో కలిసి చెరువులో వదిలారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సిఎం కేసిఆర్ ఉచితంగా చేప పిల్లలను పంపిణి చేయడం ద్వారా మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాడన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముదిరాజ్‌ల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని అంతేగాకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో ముదిరాజ్‌లకు గుడి నిర్మాణ పనులు, కమ్యూనిటి హాల్‌లు మంజూరి చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, రాపోలు సుదర్శన్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పులుగుజ్జు శ్రీధర్, పిట్టల వెంకన్న, రాములు, శ్రీనివాస్, యాకయ్య, వెంకన్న, అంజయ్య, స్వరాజ్యం, నరేష్, నాగయ్య, జగదీష్, సంపత్, బిఆర్‌ఎస్ నాయకులు తోటచందర్, గొడుగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ షాపుల్లో ఈ..కేవైసీ వేగవంతం చేయాలి

నెల్లికుదురు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



రేషన్‌షాపుల్లో రేషన్ వినియోగదారుల వేలిముద్రలను తీసుకుని ఈపాస్ డివైజ్‌ల్లో నిక్షిప్తమైన సాఫ్ట్‌వేర్ ద్వార చేస్తున్న ఈ..కేవైసీ ప్రక్రియను వేగవంతం చేయాలని స్థానిక తహశీల్దార్ కోడివింతల రాజు రేషన్ డీలర్లకు సూచించారు.శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల రేషన్‌డీలర్ల సమావేశంలో మాట్లాడుతూ.... రేషన్‌కార్డుల్లోని ప్రతి వినియోగదారుడు తప్పనిసరిగ్గా వేలిముద్ర వేసి తమ ఈ..కేవైసీని అప్‌డేట్ చేసుకోవాలన్నారు. వినియోగదారులు అప్‌డేట్ చేసుకోనట్లైయితే వారికి రేషన్ నిలిచిపోతుందన్నారు. ఈ కేవైసీ అప్‌డేట్‌ను ప్రతి రేషన్ షాపుల్లో ఉచితంగా చేయడం జరుగుతుందని వినియోగదారులు గమనించాలని తెలిపారు. డిప్యూటి తహశీల్దార్ తరంగిణి,డీలర్ల సంఘం మండల అధ్యక్షులు బానోతు రాజేష్,కత్తుల గిరిజ,మద్ది బుజ్జమ్మ, కొయ్యేడి వెంకన్న,గంగిడి ఎల్లారెడ్డి,గుగులోతు శంకర్, మధు, వెంకన్న, రషీదు,కిరణ్,మహేష్,చైతన్య కుమార్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు శవయాత్రలో పాల్గొన్న జడ్పిటిసి స్వప్న

నల్లబెల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ భూతం వీరయ్య తల్లి భద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని నల్లబెల్లి జడ్పిటిసి జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి శనివారం పరామర్శించడంతోపాటు శవయాత్రలో పాల్గొన్నారు.అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వీరి వెంట స్థానిక ఎంపిటిసి దేవ్ సింగ్, సర్పంచ్ పూల్‌సింగ్, ఊరటి అమరేందర్, నాయకులు యాకుబ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాల తోడ్పాటు

**గంగారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు అవసరమైన విజ్ఞానాన్ని సముపారి ్జంచుకునేందుకు గ్రంథాలయాలు ఎంతగానో తోడ ్పడుతాయని, ఏజెన్సీలో ఆ వనరులు కల్పించేందుకు కృషి చేస్తున్న జెడి ఫౌండేషన్ నిర్వాహకులు అభినందనీయులని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గంగారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆ సంస్థ కన్వీనర్ కవితారెడ్డితో కలిసి ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం, పోటీ పరీక్షలు, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచి గ్రంథాలయాలు నిర్వహించేందుకు జెడి ఫౌండేషన్ ముందుకు రావడం మ ు దా వ వ ా వ ు న్నా ్న ర ు. మారుమూల గిరిజన ప్రాంతంలో ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుదో ్యగ యువతకు పుస్తకాలు కావాలని అడిగిందే తడవుగా జెడి ఫౌండ ేషన్ వారు ఒప్పుకొని పుస్తకాలను అందుబాటులోకి తెచ్చి ఏజెన్సీ మండలంలో మొదట ిసారిగా గ్రంథాలయం ఏర్పాటు చేసిన ఫౌండేషన్ అధినేత జెడి లక్ష్మీనారాయణ, కన్వీనర్ కవితారెడ్డిలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కన్వీనర్ కవితారెడ్డి మాట్లాడుతూ



విజ్ఞాన సముపార ్జన కేవలం పుస్తకాల ద్వారానే సాధ్యమవుతుందనే ఉద్దేశ్య ంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ అవసరమని కోరినా పాఠశా లలకు, గ్రంథాలయాలకు అడిగిందే తడవుగా పుస్తకాలు అందజేయ డానికి తమ సంస్థ ముందుంటున్న దన్నారు. గంగారం గ్రామపంచాయతిలో నూత ంనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయానికి ర్యాక్స్, ఫర్నీచర్‌తో పాటు పలు రకాల పుస్తకాలను ఈ సందర్భంగా అందజేసారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థినులకు కూడా పుస్తకాలు, పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# కేసీఆర్ మాటలకు మోసపోతే గోసపడతాం

## గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు హుసేన్‌నాయక్

**గూడూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

ఎన్నికల వేళ కెసిఆర్ మాటలకు మోసపోతే ప్రజలకు మళ్లీ గోస తప్పదని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్ నాయక్ అన్నారు. పల్లెపల్లెకు బిజెపి-గడపగడపకు హుసేన్‌నాయక్ నినాదంతో చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా శనివారం మండలంలోని నాయకపల్లి, తీగలవేణి, బాల్యానాయక్‌తండా, తాళ్లపాట ితండా, బొల్లెపెల్లి గ్రామాల్లో ఆయన స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఇంటింటికి వెళ్లి తన యాత్ర గురించి, కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలన గురించి ప్రజలకు వివరించారు. సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు పది లక్షల ఇళ్లు కట్టిస్తామన్న కెసిఆర్ ఇప్పటి వరకు లక్ష మందికి కూడా ఇళ్లు ఇవ్వలేదన్నారు. ప్రజలకిచ్చిన హామీలు ఏవి కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయారన్నారు. కేంద్రం ఇచ్చే నిధులతో రాష్ట్రంలో కెసిఆర్ పెత్తనం కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో మంత్రులు పేరుకే ఉన్నారని పాలన మొత్తం కెసిఆర్‌దేనన్నారు. దళితులు, బిసిలు, గిరిజనులు బిఆర్ఎస్ పార్టీ నేతలకు ఎన్నికలప్పుడే గుర్తుకువస్తారని విమర్శించారు. మద్యం వ్యాపారాన్ని ప్రోత్సహిస్తూ గల్లిగల్లికి దుకాణాలు పెడుతున్నారని, గుడుంబా వద్దన్న పెద్దలే పేద కుటుంబాలను మద్యానికి బానిసలను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనకు అంతం పలకాలని, బిజెపిని గెలిపించుకుంటే భాధలన్నీ



తీరుతాయని హుసేన్‌నాయక్ అన్నారు. తన పర్యటనలో భాగంగా నాయకపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా ఇళ్ల పట్టాల కొరకు ఆందోళన చేస్తున్న వారిని కలిసిన హుసేన్‌నాయక్ వారికి తన సంఘీభావం ప్రకటించారు. పట్టాలు ఇచ్చిన వారికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేసే వరకు పోరాడుతామని హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఆశీర్వాదయాత్రలో బిజెపి మండల అధ్యక్షుడు మోతీలాల్, నాయకులు ఆర్.కొమురయ్య, సిహెచ్ వెంకన్న, ఎం.సురేందర్, రాంబాబు, శ్రీశైలం, వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలపై పోరాడుతా

## ఎమ్మెల్యే సీతక్క



**కొత్తగూడ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

అంగన్వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు వారికి అండగా ఉండి పోరాడుతానని ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క అన్నారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నెలకు రూ.26 వేల చొప్పున కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు 18 రోజుల నుండి సమ్మెచేస్తుంటే పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం వారిని చిన్నచూపుచూడడం సరికాదని వారి డిమాండ్ల పరిష్కారం అయ్యేంత వరకు అసెంబ్లీల పోరాడుతానని ఎమ్మెల్యే సీతక్క అంగన్వాడీ టీచర్లకు హామీ ఇచ్చారు. కొత్తగూడలో అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని ఎమ్మెల్యే సీతక్క శనివారం సందర్శించి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ విజయరూప్‌సింగ్, వైస్ ఎంపీపీ కాండబోయిన జంపయ్య, మండల అధ్యక్షులు వజ్జ సారయ్యలతో పాటు అంగన్వాడీ టీచర్లు కంగాల స్వరూప, సమ్మక్క, స్వరూప, లత,వనిత, ముత్తమ్మ, సారమ్మ, భారతి శాంతమ్మ, అరుణ, లక్ష్మి, జయలక్ష్మి, స్వప్న, వీరకుమారి, వీరభద్రమ్మ, యాకమ్మ, పద్మ పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి గ్రామ బిఆర్ఎస్ యూత్ కమిటీ ఎన్నిక



**కేసముద్రం రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాల్లో యూత్ కమిటీలను, సోషల్‌మీడియా కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని బిఆర్ఎస్‌పార్టీ మండల యూత్ అధ్యక్షుడు తొనుపునురి సాయికృష్ణ తెలిపారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామ యూత్ కమిటీని ఎన్నుకు న్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ యూత్ అధ్యక్షుడు చిర్ర యాకాంతంగౌడ్, బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు వీరస్వామి, డివిజన్ యూత్ ఉపాధ్యక్షుడు నరేష్‌యాదవ్, వర్కింగ్ ప్రసిడెంట్ సుమన్‌యాదవ్, బిఆర్ఎస్‌వి మండల ఉపాధ్యక్షుడు కొమ్ము రాహుల్, గ్రామపార్టీ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దోమల మందు పిచికారి చేయించాలి

**కేసముద్రం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



గత కొన్ని రోజులుగా చోటు చేసుకుంటున్న వాతావరణ పరిస్థితుల్లో విపరీతంగా వ్యాప్తి చెందుతున్న దోమల నివారణ కొరకు మండలంలోని అన్ని గ్రామాల్లో వెంటనే దోమలమందు పిచికారి చేయించేందుకు అధికా రులు చర్యలు చేపట్టాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, ఏఐకెఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యుడు జాటోతు బిచ్చానాయక్‌లు డిమాండ్ చేసారు. ఈ మేరకు వారి ఆధ్వర్యంలో కేసముద్రం వ్యవసాయమార్కెట్ సెంటర్‌లో శనివారం ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు దోమల బారిన పడి అనేక రకాల వ్యాధులకు గురవుతున్నా ప్రభుత్వ అధికారులు పట్టింపులేని విధంగా వ్యవహరిస్తున్నా రని ఆరోపించారు. ఇప్పటికైనా అన్ని గ్రామాల్లో దోమల నివారణ చర్యలు చేపట్టాలని లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు ఈసు, శ్రీను, వెంకటేష్, సూర్య, రాజు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గిరిజనేతరులకు పోడు పట్టాలు ఇవ్వాలి



**కొత్తగూడ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

ఏజెన్సీ ప్రాంతంలో 2005 సంవత్సరం ముందు పహాణిలు ఎలా వాచ్చాయే ఇప్పుడు కూడా అలానే ఇవ్వాలని కోనాపురం గ్రామ గిరిజనేతర పోడు రైతుల సంఘం నేతలతో ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క తహశీల్దార్ రామాదేవికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అప్పుడు ప్రభుత్వాలు పరిపాలించాయి ఇప్పుడు ప్రభుత్వాలే పరిపాలిస్తున్నాయి తప్పా బ్రిటీష్ కాలంనాటి చట్టాలను రద్దు చేయాలి 1962 నుండి ఇక్కడ నివాసం ఉంటున్న గిరజనేతరులకు పూర్తి స్థాయిలో 2005 అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు అందించాలని కోరారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని కోనాపురం గిరిజనేతర్ల సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పొలాకాని రామ్‌రెడ్డి, కాడారి భాస్కర్‌రెడ్డి, సాంబరెడ్డి,బొల్లం ఉపేందర్,ముదురు మల్లయ్య,వెంకటయ్యలు పాల్గొన్నారు.

# ఎస్ఐ కుటుంబానికి ఆర్ధికసాయం



**గంగారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

మండలంలోని బావురుగొండ గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఎఆర్ ఎస్ఐ పడిగ శోభన్‌బాబు కుటుంబ సభ్యులను ఆ గ్రామానికి చెందిన ఆదివాసీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు శనివారం పరామర్శించారు. ఆరోజు జరిగిన దశదిన కార్యక్రమానికి హాజరైన గ్రామ ఉద్యోగులు మృతుడి కుటుంబ సభ్యులకు రూ.13వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో వజ్జ వెంకటేశ్వర్లు, సీత, ముడిగ రమేష్, సుధాకర్, చుంచ రమేష్, విద్యాసాగర్, జ్ఞానేశ్వర్‌రావు, శివప్రసన్న, సీత, సాంబలక్ష్మి, నరేష్, శ్రీనివాస్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ కోటిరెడ్డికి అభినందనలు తెలిపిన జిల్లా ప్రజలు

ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్

మూడు సంవత్సరాల క్రితం 9సంవత్సరాల బాలుడిని హత్యచేసిన నిందుడికి మరణ శిక్ష పడటంలో ప్రస్తుతం వికారాబాద్ ఎస్పిగా ఉన్న నాటి మానుకోట ఎస్పి నంద్యాలకోటి రెడ్డి సేకరించిన సాక్ష్యాలు అవ్వి కీలకంగా ఉండటంవల్లనే ఈ మంద సాగర్ అనే ఉన్మాదికి మరణ శిక్ష పడిందని అందుకు నాటి ఎస్పి నంద్యాలకోటి రెడ్డికి జిల్లాప్రజలతోపాటు మృతిచెందిన చిన్నారి తల్లిదండ్రులు అబినందనలు తెలిపారు. రాష్ట్రంలో నాడు 2020అక్టోబరు18 జరిగిన ఈఘటన సంచలనంగా మారటమేగాక బాలుడుకి చంపిపెట్రోలుతో కాల్చివంపిన సాగర్ను ప్రజలసమక్షంలో ఎన్కౌంటర్ చెయ్యాలని వేలాదిమంది ప్రజలు రోడ్డుఎక్కిన విషయం విదితమే. కాని ఎస్పి కోటిరెడ్డిమాత్రం చట్టపరిదిలోనే శిక్షపడేవింగా సాక్ష్యాలను సేకరించాడు. మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ఉంటున్న జర్నలిస్టు రంజిత్ రెడ్డి కుమారుడైన దీక్షిత్ రెడ్డినికిడ్నాపు చేసి డబ్బుకోసం హత్యచేశాడు సాగర్. నిందుడు చాలా తెలివితో వ్యవహరించాడు జనమద్యలోనే ఉంటూ



పోలీసులకు కూడాఅంతు బట్టని ఒకదొంగ యాప్ను ద్వారా డబ్బులు డిమాండ్ చెయ్యడం జరిగినా అనెంబరును పోలీసులు గుర్తించలేకపోవడంతో ఎస్పికి ఇది సవాల్గా మారింది దీంతో నిందుడిని పట్టుకోవడం కోసం ముందుగా సిటిలో ఉన్న అన్ని సిసి కెమేరాలను తమ అదీనంలోకి తెచ్చుకున్నారు దీంతో కొంత క్లూదొరికింది పిల్లవాడు కేసముద్రం వైపు వెళ్లె రాహదారిపై టూవీలర్పై వెళ్లినట్లుగా ముందు గుర్తించారు. అయినా నిందిడిని పట్టుకోవడం అలస్యమైంది అయితే యాప్ టెక్నికల్ సిస్టంను ఎస్పి తెప్పించుకున్నాడు స్కెయప్ (ఎస్కెవైపి) అనే వ్యాప్ను వాడంతో రెడ్హ్యాండెడ్గా దొరికాడు. పిల్లవాన్నికిడ్నాపు చేసిన 3రోజులకు నిందితుడి పట్టుకోగలిగారు. బాలుడిని గుట్టలో చంపిన స్థలం వద్దకు తీసుకునిపోగా ఎస్పి స్వయంగా సీన్అప్ అపెన్స్ వద్దకు వెళ్లాడు. 13రకాల కొత్తయాప్లను వాడటం చివరికి అసలు కంపెనీలకు ఈ నెంబరుకు సంబందించిన వివరాలు అడితే అది సాగర్దే తేలింది. ఈ కేసును ఎస్పి నాడు చాలెంజిగా తీసుకోవడంతో చాలా పకడ్బందిగా సాక్ష్యాలను సేకరించ గలటం వాటిని సరైన పద్దతిలో కోర్టులో ప్రవేశ పెట్టడం వల్లనే మానుకోట జిల్లాజడ్జి ఈనెల 29న ఉరిశిక్ష కరారు చేశాడని అందుకు కోటిరెడ్డిని అదేవిదంగా నాటి సిఐ రవికుమార్లను కూడా ప్రజలు అబినందించారు ఇలా శిక్షలు పడితేనే భవిష్యత్లో ఇలాంటి తప్పులు చెయ్యకుంటా ఉంటారనే అబిప్రాయంను కూడా ప్రజలు వ్యక్తం చేశారు. బాలుడి తల్లిదండ్రులు అదేవిందగా ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. నిందితుడికి చట్టపరిదిలో శిక్షపడటానికి పకడ్బందిగా అన్నికోణాలనుండి సాక్ష్యాలను సేకరించి ఇన్వెస్టిగేషన్ చేసి శిక్షపడటాకి కారణమైనపోలీసులకుఅబినందనలు అన్న జనం.

## పత్తికొనుగోళ్లను అవగాహనతో చేపట్టాలి

మహబూబాబాద్, సెప్టెంబర్30, ప్రభాతవార్త



ప్రత్తి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని మూడు వ్యవసాయ మార్కెట్లు ఉన్నాయని కేసముద్రం మార్కెట్ పరిధిలోని మూడు జిన్నింగ్ మిల్స్, తొర్రూరులో రెండు, మహబూబాబాద్లో ఒకటి మొత్తంగా 6జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని వాటిలో ప్రత్తి విక్రయాలు జరుగనున్నాయన్నారు. గత సంవత్సరం ప్రత్తి మొదటి రకానికి రూ.6380 ఉండేదని, ప్రస్తుతం 7020కి పెంచడం జరిగిందన్నారు. అలాగే మధ్య రకానికి రూ.6080ఉండగా, 6620కి పెంచడం జరిగిందన్నారు. పంటలను విక్రయించే రైతులు తమ బ్యాంక్ ఖతాలకు ఆధార్ అనుసంధానం చేసుకొని ఉండాలన్నారు. రైతులు ప్రత్తిని కొనుగోళ్ల కేంద్రాలకు తరలించేటప్పుడు ప్రమాధాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్శాఖ అధికారులు లూజు వైరులను సవరించాలని, ఫైరింగ్ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. తూనికలు కొలతల అధికారులు మోసాలు జరుగకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, అదనపు ఎస్పి చెన్నయ్య, మార్కెటింగ్ అధికారి వెంకట్రెడ్డి, మిల్లుల వ్యాపారులు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## అన్నిరంగాలను అభివృద్ధి పరుచుడం కోసమే నీతిఆయోగ్

మహబూబాబాద్, సెప్టెంబర్30, ప్రభాతవార్త



దేశంలోని అభివృద్ధికి నోచుకొని వెనుకబడిన ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ది పరిచేందుకు కేంద్రప్రభుత్వ సంస్థ నీతి ఆయోగ్ ద్వారా చర్యలు చేపట్టిందని అందులో భాగంగానే జిల్లాలోని గంగారం మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శశంక తెలిపారు. శనివారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఢిల్లీ నుండి ప్రధానమంత్రి నీతిఆయోగ్ కింద దేశంలోని వివిధ ప్రాంతాలలో పరిస్థితులను ఆయా రాష్ట్రాల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. నీతి ఆయోగ్ ద్వారా ఏ విధంగా అభివృద్ది చేపట్టవచ్చునో వివరించారు. ఈ సందర్భంగా గంగారం మండల అభివృద్దిపై కలెక్టర్ సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్య, వైద్యరంగాలపై ప్రధాన దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్, రవాణా కమ్యూనికేషన్ రంగాల మెరుగుదలకు కావాల్సిన సౌకర్యాలు, రహదారుల నిర్మాణం, మార్కెటింగ్సౌకర్యాలు, ఉపాధి కల్పనకు యువత నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు శిక్షణ తరగతుల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, డిఆర్డిఏ సన్యాసయ్య, సిపిఓ సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్భాస్కర్

**హన్మకొండ,ప్రభాతవార్త:** పేదల ఆరోగ్యమే బిఆర్ఎస్ ప్రభుత్వం ధ్యేయమని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్భాస్కర్ అన్నారు. శనివారం హన్మకొండ బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాయంలో పశ్చిమ నియోజకవర్గానికి చెందిన 91మంది లబ్దిదారులకు రూ.94లక్షల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను చీఫ్ విప్ అందజేశారు. ఈ సందర్భంగా యన మాట్లాడుతూ ఒకవైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో 66వేల కుటుంబాలు ఉంటే 51వేల కుటుంబాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు అవుతున్న ఏదో ఒక పథకం ద్వారా లబ్దిపొందుతున్నారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సుందర్రాజ్యాదవ్, జిల్లాగ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ఖాన్, కుడా



మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, వివిధ డివిజన్లకు సంబందించిన కార్పొరేటర్లు, అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# ముష్కరులను పెంచి పోషిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- బండి సంజయ్ ఇంటిపై దాడులు హేయమైన చర్య
- కావాలని దాడులు చేయిస్తే ప్రతి దాడులు తప్పవు
- కెసిఆర్ కనుసన్నల్లోనే బిజెపి ఇండ్లపై దాడులు
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

**వరంగల్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి నాయకుల ఇండ్లపై ముష్కరులతో కెసిఆర్ కనుసన్నల్లోనే దాడులు జరుగుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. శనివారం పోలింగ్ భూత్ స్వశక్తి కరన్ అభియాన్లో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 39వ డివిజన్ ప్రాంతమైన బొమ్మల గుడి సమీపంలో డివిజన్ అధ్యక్షులు మాచర్ల రవిందర్ ఆధ్వర్యంలో స్వశక్తి అభియాన్ ఇంచార్జి ఆడెపు వెంకటేశ్ సమక్షంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా పోలింగ్ బూత్ అధ్యక్షులను, బూత్ లెవల్ ఏజెంట్లను వివిధ మోర్చాల నాయకులను డివిజన్లో జరుగుతున్న ఓటర్ లిస్టుల వారిగా వెరిఫికేషన్ వివారాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముష్కరులను అల్లరి మూకలను పెంచి పోసిస్తుందని అందులో భాగమే బండి సంజయ్ ఇంటిపై దాడికి యత్నం జరిగిందని అన్నారు. దాడులు చేయించి అల్లర్లు సృష్టించి భయపెట్టాలని చూస్తే బిజెపి నేతలు భయపడే పరిస్థితిలో లేరని కెసిఆర్ చిల్లర రాజకీయాలు మానుకోవాలని అన్నారు. బిజెపి హిందూ వాధులపై ఆరోపణలు దాడులు మైనారిటీ ఒట్ల కోసమేనని కెసిఆర్ కుయిక్తులు తెలంగాణ ప్రజానీకం యువత మేధావులు గమనిస్తున్నారని అన్నారు. తెలంగాణలో కెసిఆర్ గ్రాఫ్ పడిపోయిందని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనతో భయం పట్టుకుందని అందుకే చిల్లర రాజకీయాలకు తెర లేపడానికి ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో బిజెపి చాపకింద నీరులా విస్తరించి ఉందని అందుకే బిజెపిని చూసి భేంభేలెత్తి పోతున్నాదని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ చేసిన అప్పులకు కాంగ్రెస్ గ్యారంటీలకు తెలంగాణ ప్రజానీకం అడుక్కుతినే పరిస్థితులు ఏర్పడుతాయని బిజెపిని గెలిపిస్తేనే ప్రపంచ దేశాలు భారత్ను చూసినట్లు తెలంగాణను చూస్తాయని అన్నారు. కారుకు కాంగ్రెస్ కు ఓటు వేస్తే ముష్కర తోయిబాలు రాజ్యం ఎలుతాయాని హిందూ సంస్కృతికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బిజెపి అధికారంలోకి వస్తేనే హిందూ వాదానికి సనాతన ధర్మానికి ప్రజలకు రక్షణ కవచంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, సీనియర్ నాయకులు బైరి మురళీకృష్ణ, గోనే రాజయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి కారంపూడి ఉమేష్, జక్కన్న, గోగి కార్ అనిల్, చిలువేరు రాజేందర్, బైరి నాగరాజు, మాదాసు శ్యాము, గోరంట్ల అరుణ, రాసూరు చైతన్య, కనుకుంట్ల లావణ్య, ఆకుల శ్రీవాణి, తోట మధు, శివ ప్రసాద్ మహిళా నాయకులు బూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## తూర్పులో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తా

- వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**ఖిలా వరంగల్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో హైదరాబాద్కు దీటుగా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2023 ఆధ్వర్యంలో శంభునిపేట ప్రభుత్వ పాఠశాలలో జిల్లా స్థాయి అండర్ 14, అండర్ 17 కబడ్డీ, కోకో మరియు వాలీబాల్ జోన్ లావెల్ సెలెక్షన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఖిలా వరంగల్ లో స్పోర్ట్స్ కోసం స్థలం కొన్ని కారణాల వల్ల ఆగిపోయిందని, ప్రస్తుతం మరో చోట 25 ఎకరాలు కేటాయించి స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించ బోతున్నామని నిధులు సైతం కేటాయించడం జరిగిందని క్రీడాకారులకు ఎప్పటికప్పుడు తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోశాల పద్మ స్వామి గౌడ్, బోగి సువర్ణ సురేష్, ఎంఈఓ విజయ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదా బాయి, ఉర్సు ప్రధానోపాధ్యాయులు పుసారాం, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సలామ్, రవీందర్ హైమత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

